నేటి కందం- నేటికి అందం

రయ్యిన ట్రాఫిక్ కదలగ
ఫ్లయ్యోవరు నగర మందు ప్రారంభించే
నెయ్యంపు మాట నొక్కటి
తియ్యగ వినినాము నేడు తీపి కబురుగన్ !!

(శాస్త్రి పురం నుండీ ఫలక్ నుమా వరకు క్రొత్త ఫ్లయ్యోవర్ నిర్మాణంతో ట్రాఫిక్ కష్టాలు తీరుతున్నాయనే తీపి కబురు నగర వాసులకు సంతోషం కలిగించింది.)

-రాధశ్రీ
సెల్:9494481210



# నేటి నిజం
తెలుగు దినపత్రిక

website:www.netinijam.com  ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433  E-mail:netinijam93@gmail.com

రాజ్యాంగ సవరణలో
రాజకీయ దుర్నీతి
అందుకొరకే విపక్షాలు
ఆపి వేసే ఐక్య రీతి.
మహిళా కోట అమలు
మాట ప్రభుత మంత్రం
డీలిమిటేషన్ లింకుతో
దోకా చేసే కుతంత్రం.

చురక

-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ ఆదివారం 19-4-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 ▪ Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:195 పేజీలు:6 వెల: రూ.1/-


# భారత జెండా ఉన్న ట్యాంకర్‌పై దాడి.. హోర్ముజ్‌లో కాల్పులు..



న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. నౌకా దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఇరాన్ మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేసింది. తాజాగా హోర్ముజ్ లో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై కాల్పులు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులకు పాల్పడినట్టు అంత ర్జాతీయ మీడియా పేర్కొంది. వాటిల్లో భారత జెండా ఉన్న ట్యాంకర్ ఒకటి ఉన్నట్టు సమా చారం. హోర్ముజ్ జలసంధి గుండా వెళ్తున్న రెండు వాణిజ్య నౌకలపై ఐఆర్‌జీసీకి చెందిన ఇరాన్ గన్‌బోట్లు కాల్పులు జరిపాయి. అయితే ఈ దాడిలో ట్యాంకర్లు, వాటిల్లోని సిబ్బంది సురక్షితంగానే ఉన్నారని సమాచారం. ఈ నేపథ్యంలో భారత్‌కు చెందిన మరో రెండు నౌకలను దారి మళ్లించినట్టు 'ట్యాంకర్ ట్రాకర్స్' తెలిపింది. ఇరాక్ నుంచి రెండు మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్‌కు తీసుకొస్తున్న ట్యాంకర్లు హోర్ముజ్ జలసంధి నుంచి వెనక్కి మళ్లినట్టు సమాచారం

కాగా, అమెరికాతో చర్చల సందర్భంగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు శుక్రవారం ఇరాన్ ప్రకటించింది అయితే ఇరాన్ ఓడ రేవుల చుట్టు అమెరికా దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్నట్టు ట్రంప్ ప్రకటిం చారు. దీంతో ఇరాన్ తిరిగి హోర్ముజ్ జలసంధిని మూసే సింది. హోర్ముజ్ జలసంధిని మూసేసినట్టు ఇరాన్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఈ కాల్పులు జరిగాయి.

## ఇరాన్ రాయబారికి భారత్ నోటీసులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: హోర్ముజ్ జలసంధి వద్ద కీలక పరిణామం చోటు చేసు కుంది. జలసంధిని దాటేందుకు ప్రయత్నిం చిన భారత నౌకలపై ఇరాన్ నేవీ కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. దీంతో ఇండియాలోని ఇరాన్ రాయబారికి కేంద్ర ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనలు శనివారం జరిగాయి. ప్రస్తుతం హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసిన సంగతి తెలిసిందే. హోర్ముజ్‌ను ఓపెన్ చేస్తున్నట్లు ప్రకటించి 24 గంటలు గడవకముందే ఇరాన్ యూటర్న్ తీసుకుని జలసంధిని మూసేసింది.

ఇదే సమయంలో జలసంధి నుంచి వెళ్లేందుకు జగ్ అర్నవ్, సాన్మర్ హెరాల్డ్ అనే రెండు భారత నౌకలు ప్రయత్నించగా, వాటిలో జగ్ అర్నవ్ అనే భారత చమురు నౌకపై ఇరాన్ నేవీ కాల్పులు జరిపింది. ఇరాక్ నుంచి రెండు మిలియన్ల బ్యారెళ్ల చమురుతో ఈ నౌక ఇండియా బయల్దేరింది. ఇది హోర్ముజ్ జలసంధి వద్ద ఒమన్ ఉత్తర దిశలో ఉండగా ఇరాన్ నేవీ కాల్పులు జరిపింది. ఈ ఘటన లో ఎవరికీ, ఎలాంటి హానీ కలగ లేదు. ఈ కాల్పుల కారణంగా ఈ రెండు నౌకలు తిరిగి వెనక్కి వెళ్లినట్లు తెలుస్తోంది. అయితే, చిన్న ఆయుధాలతోనే కాల్పులు జరిపారని, ప్రత్యేకంగా నౌకల్ని లక్ష్యంగా ఎంచుకోలేదని అధికా రులు తెలిపారు.

ఈ ఘటన నేపథ్యంలో ఇండియాలోని ఇరాన్ రాయబారికి భారత ప్రభుత్వం నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ కాల్పుల ఘటన నేపథ్యంలో హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీనిపై ఇరాన్ నుంచి ఎలాంటి స్పష్టతా రాలేదు. ఇక, హోర్ముజ్ వద్ద ప్రస్తుతం ఇండియన్ నేవీకి సంబంధించి ఎలాంటి నౌకలు లేవని అధికారులు తెలిపారు. అయితే, గల్ఫ్ ఆఫ్ ఒమన్ వద్ద రెండు డిస్ట్రాయర్ నౌకలు, ఒక ఫ్రిగేట్, ఒక ట్యాంకర్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# ధరణి సమస్యలు భూ-భారతితో పరిష్కారం

## - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 18:తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిట్‌చాట్‌లో పలు కీలక అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భూముల ధరల పెంపు, రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు, రెవెన్యూ పాలసీ వంటి విషయాలపై స్పష్టత ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ, త్వరలోనే భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ల్యాండ్ వ్యాల్యూ పెంపు జరగలేదని, త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

### కేబినెట్ విస్తరణపై చర్చ

ధరణి పోర్టల్‌కు సంబంధించిన సమస్యలను 'భూ-భారతి' ద్వారా పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. భూముల రిజిస్ట్రేషన్‌ను మ్యాప్‌తో అనుసంధానం చేస్తూ ఈ నెల 20వ తేదీ నుంచి కొత్త విధానం ప్రారంభ మవుతుందని చెప్పారు. మ్యాప్‌తో కూడిన తొలి రిజిస్ట్రేషన్ పాలేరు ప్రాంతంలో ప్రారంభం కానుందని తెలిపారు. రెవెన్యూ శాఖలో కొత్త పాలసీ తీసుకురావడానికి కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంత్రి చెప్పారు. అలాగే కేబినెట్ విస్తరణపై చర్చ జరుగుతోందని, అది విడతల వారీగా జరిగే అవకాశం ఉందని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ కూడా త్వరలోనే చేపడతామని పేర్కొన్నారు.

### సమ్మర్ తర్వాత ఎన్నికలు

సమ్మర్ తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరిగే అవకాశముందని ఆయన తెలిపారు. అసైన్డ్ భూములపై వచ్చిన ఫిర్యాదులను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే నాలుగు రకాల ఫిర్యాదులను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. ఏ శాఖ ఎవరికీ శాశ్వతం కాదని, శాఖలపై ఆశలు పెట్టుకోవడం సహజమని మంత్రి వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో తనపై ప్రతిపక్షం విమర్శలు చేసినప్పుడు ఇతర మంత్రులు తనకు మద్దతుగా నిలిచారని తెలిపారు. ప్రతిపక్షం ట్రాప్‌లో పడకుండా ఓపికగా సమాధానాలు ఇచ్చానని అన్నారు. ఇక బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై లిస్ట్ తయారు అవుతోందని, సరైన సమయంలో అన్ని విషయాలు బయటకు వస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

### ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి సమీక్ష

ఇదిలా ఉండగా, తెలంగాణలో ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి పనులపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో విమానాశ్రయాల ఏర్పాటుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ విమానాశ్రయం అభివృద్ధి కోసం ఇప్పటికే 953 ఎకరాల భూసేకరణ పూర్తి అయినట్లు తెలిపారు. త్వరలోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనున్నట్లు వెల్లడించారు. ఆదిలాబాద్‌లో విమానాశ్రయ అభివృద్ధి పనులను డిఫెన్స్, సివిల్ ఏవియేషన్ విభాగాలు సంయుక్తంగా చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. దీనికి సంబంధించి తక్షణమే మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలపై సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని అవసరమైన సాంకేతిక అనుమతులు, మౌలిక వసతుల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఉత్తర తెలంగాణలో రవాణా సౌకర్యాలను మరింత అభివృద్ధి చేసి, రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# బీజేపీ మిత్రపక్షాలకు భవిష్యత్తులో ఇబ్బందులే: సీఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనుగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేల పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ఈ రోజు(శనివారం) ఢిల్లీలో మీడియాతో సీఎం చిట్‌చాట్ చేశారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉండటంతో.. టీడీపీకి ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. వాటిని అమల్లోకి తీసుకువచ్చేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు, అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తాను రాజుగా 2/ 3వ వంతు మెజార్టీతో చట్టం చేసుకుంటే ఎవరూ ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళ లకు కేంద్రం రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టులో పులి ఏం చేసిందో ప్రజలకు వివరిస్తాం . మహేశ్ గౌడ్



హైదరాబాద్, ఏప్రిల్ 18: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాలలో పాల్గొననున్న మీటింగ్‌పై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. బయటకు వస్తే పులి సంగతి చెబుతామని హెచ్చరించారు. పులి ఎన్ని మేకలు తిన్నదో చెబుతామని.. పులి ఎన్ని ఆవులను మింగిందో చెబుతామని పేర్కొన్నారు. పులి ఆసరా తీసుకొని ఎన్ని పిల్లులు లాభపడ్డాయో బయటపెడు తామని వార్నింగ్ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పులి ఏం చేసిందో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన అన్ని విషయాలు బయ టపెడతా మని హెచ్చరించారు. ఈరోజు (శనివారం) గాంధీభవన్‌లో మ హేశ్ గౌడ్ మీడియాతో మాట్లా డారు.

స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్రనే లేదని మహేశ్ గౌడ్ విమర్శలు చేశారు. బీజేపీ ఎంపీలు యాక్సిడెంటల్ లీడర్స్ అని ఆక్షేపించారు. మతాల మధ్య చిచ్చు, కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్పా బీజేపీ ఎంపీలకు ఏం తెలియదని సెటైర్లు గుప్పించారు. కర్ణాటక ఎంపీ తెలంగాణను కించపరిస్తే రాష్ట్ర బీజేపీ ఎంపీలు నిద్రపోయారా.. అని ధ్వజమెత్తారు. నలభై ఏళ్లలో కిషన్‌రెడ్డి ఒక్క బీసీ నాయకుడినైనా తయారు చేశారా.. అని ప్రశ్నించారు.


మహిళా సాధికారతపై కాంగ్రెస్, బీజేపీకి చాలా తేడా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. తొలి మహిళా ప్రధాని, రాష్ట్రపతిని చేసింది కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. సోమవారం మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలని.. కానీ ఈ బిల్లు ముసుగులో మోదీ ప్రభుత్వం డీ లిమిటేషన్ చేయాలనే ప్రయత్నం చేసిందని ఆగ్రహించారు. అక్రమంగా బిల్లును పాస్ చేయాలని కుట్ర చేశారని ఆరోపించారు. ఈ బిల్లు వీగిపోవడం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. అహంకారంతో ఉంటామంటే నిన్నటిలా జరుగుతుందని అన్నారు. ఉత్తర భారత దేశానికి ఎక్కువ సీట్లు ఇచ్చే ప్రయత్నాన్ని ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని చెప్పుకొచ్చారు. బీజేపీ నియంతృత్వ పోకడకు చెక్ పడిందన్నారు. ఈ బిల్లు వీగిపోవాలనే డీ లిమిటేషన్‌తో ముడి పెట్టారని తెలిపారు. తెలంగాణలో రెడ్డి ముఖ్యమంత్రి బీసీ కుల గణన చేశారని పేర్కొన్నారు.

కిషన్‌రెడ్డికి మహేశ్ కుమార్ గౌడ్ సవాలు విసిరారు. జై శ్రీరామ్ అనకుండా కిషన్‌రెడ్డి గెలవగలరా.. అని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తే మిషన్ రెడ్డికి శ్రీరాముడు కావాలని విమర్శించారు. జై శ్రీరామ్ అనకుండా తాను చేసిన అభివృద్ధిపై ప్రచారం చేసి కిషన్‌రెడ్డి గెలవగలరా.. అని నిలదీశారు. జై శ్రీరామ్ అనకుంటే బీజేపీకి మనుగడ లేదని అన్నారు. దేవుడి పేరు చెబితే ఓట్లు రాలే పరిస్థితి లేదని పేర్కొన్నారు.

# కొండ మలుపు నుంచి కిందకు దూసుకెళ్లిన వాహనం..

# ఏడుగురు టీచర్స్‌తో సహా 9 మంది మృతి





చెన్నై, ఏప్రిల్ 18: ఒక టూరిస్ట్ వాహనం కొండ మలుపులో అదుపుతప్పింది. కిందకు దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఏడుగురు ఉపాధ్యాయులతో సహా 9 మంది మరణించారు. మరో నలుగురు గాయపడ్డారు. దీంతో ఆ ప్రభుత్వ స్కూల్‌లో విషాదం నెలకొన్నది. తమిళనాడులోని కోయంబత్తూరు జిల్లాలో ఈ సం ఘటన జరిగింది.

కేరళలోని మలప్పురం జిల్లా పాంగ్- పల్లిపరంబ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యా యులు, సిబ్బందితో కూడిన 13 మంది పర్యటన కోసం తమిళ నాడు వెళ్లారు. శుక్రవారం ట్రావె ల్ టెంపో వాహనంలో వాల్పరై హిల్ స్టేషన్‌ను సందర్శించారు.

కాగా, వాల్పరైలో పర్యటన ముగించుకుని కొండ నుంచి కిందకు దిగుతుండగా ఆ వాహనం ప్రమాదానికి గురైంది.

13వ హెయిర్‌పిన్ మలుపు వద్ద అది అదుపుతప్పి కిందకు దూసుకె ళ్లింది. 9వ హెయిర్‌పిన్ మలు పులోని రోడ్డుపై బోల్తాపడింది. ఆ వాహనంలో ఉన్న 13 మందిలో ఒక బాలిక, ఏడుగురు మహిళలు, ఒక పురుషుడితో సహా 9 మంది ఈ ప్రమాదంలో మరణించారు. మృతుల్లో ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్నారు.

మరోవైపు ట్రావెల్ వాహనం డ్రైవర్, మరో ముగ్గురు ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వారిలో ముగ్గరి పరిస్థితి విషమంగా ఉన్నది. వీరిలో ఇద్దరిని కోయంబత్తూరు వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

టీచర్లు, సిబ్బంది మరణించడంతో కేరళలోని పాంగ్-పల్లిపరంబ ప్రభుత్వ స్కూల్‌లో విషాదం నెలకొన్నది.

# మహిళల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి ఉందా..-వేముల వీరేశం

హైదరాబాద్, ఏప్రిల్ 18: మహిళల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి ఉందా అని ప్రభుత్వ విప్ వేముల వీరేశం మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందదని తెలిసి కూడా పార్లమెంట్‌లో పెట్టడం కుట్ర కాదా అని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజల తరపున సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. బీజేపీ కుట్రలను రేవంత్ పసిగట్టి ఛేదిస్తున్నారన్నారు. రేవంత్ విజన్ ఉన్న నాయకుడంటూ కొనియాడారు. దక్షిణాది రాష్ట్రాలను అప్రమత్తం చేసిన నాయకుడు రేవంత్ అని అన్నారు. ఇండియా కూటమి ఏకమై దేశాన్ని కాపాడిందని ప్రభుత్వ విప్ తెలిపారు.

మోదీకి కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని ప్రభుత్వ విప్ వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది రాష్ట్రాలను బానిసత్వంలోకి నెట్టాలన్న మోదీ కుట్రలు భగ్నమయ్యాయన్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజలను, పార్టీలను రేవంత్ మేల్కొలిపారని తెలిపారు. డీలిమిటేషన్, మహిళా బిల్లు వేరువేరని రేవంత్ మొదటి నుంచి చెప్పారని.. రెండు బిల్లులు కలిపి తెస్తే ఆగిపోతాయని రేవంత్ ముందే ప్రకటించారని అన్నారు. మోదీ కుట్రలతో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రేవంత్ హెచ్చరించారన్నారు.

బీజేపీ కుట్రలను నివారించడంలో ఇండియా కూటమి విజయం సాధించిందని వీరేశం తెలిపారు. బీజేపీ కుట్రలను ఛేదించడంలో రాహుల్ సక్సెస్ అయ్యారన్నారు. 2023 మహిళా బిల్లును అమలు పరచడానికి ఏం నొప్పి అంటూ మండిపడ్డారు. తమిళనాడు, బెంగాల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మోదీ కుట్రలు చేశారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ కమిటీలో మహిళలను ఎందుకు తీసుకోలేరని ప్రశ్నించారు. మహిళల పట్ల చిత్తశుద్ధి లేని పార్టీ బీజేపీ అంటూ విరుచుకుపడ్డారు. బీజేపీ నేతలు మహిళలను వంటింటి కుందేళ్లలాగే చూస్తారన్నారు. రాజకీయ ప్రయోజనం కోసమే బిల్లు పెట్టినట్టు ప్రధాని మోదీ ఒప్పుకున్నారని ప్రభుత్వ విప్ వేముల వీరేశం పేర్కొన్నారు.

# బొమ్మ కార్లతో పేలుళ్లకు ప్లాన్.. నలుగురు అనుమానితుల అరెస్టు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: సున్నితమైన ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పేలుళ్లు జరిపేందుకు రెక్కీలు నిర్వహిస్తూ, ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంల ద్వారా ఇతరులను రిక్రూట్ చేసేందుకు ప్లాన్ చేస్తున్న నలుగురు వ్యక్తులను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. నిఘా ఆధారిత ఆపరేషన్ ద్వారా ఇద్దరు నిందితులు మోసైబ్ అహ్మద్, హహమ్మద్ హమాద్‌లను మహారాష్ట్రలో, షేక్ ఇమ్రాన్ అనే వ్యక్తిని ఒడిశాలో, మహమ్మద్ సోహైల్‌ను బిహార్‌లో అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరిని ఐఈడీ అమర్చిన రిమోట్ కంట్రోల్ బొమ్మ కారు తయారీకి యత్నిస్తుండగా పట్టుకున్నారు.

నలుగురు నిందితులు తీవ్రవాద భావజాలంతో ప్రభావితమైనట్టు అధికారులు తెలిపారు. నిందితులలో ఒకడు ఎర్రకోట తమలక్ష్యమని తెలిపే సంకేతంతో నల్లజెండాతో కూడిన ఎర్రకోట మార్ఫింగ్ ఫోటోను షేర్ చేసినట్టు గుర్తించామని చెప్పారు. షేక్ ఇమ్రాన్ అనే నిందితుడు 2025లో ఎర్రకోట, ఇండియా గేట్ సహా కీలక ప్రదేశాల్లో రెక్కీ నిర్వహించినట్టు తెలిపారు. మోసైబ్ గతంలో గల్ఫ్ దేశాల్లో ఆటో ఎలక్ట్రీషియన్‌గా పనిచేశాడని, ఐఈడీ అమర్చిన రిమోట్ కంట్రోల్ కారు డిజైన్‌కు అవసరమైన సాంకేతిక నైపుణ్యం అతనికి ఉందని గుర్తించామని వివరించారు. ఈ నలుగురిపై కేసు నమోదు చేసి నిందితుల నెట్‌వర్క్ ఛేదించేందుకు, ఇతర ముఠాలతో సంబంధాలను గుర్తించేందుకు దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

# అక్షయ తృతీయ - మహాలక్ష్మి కటాక్ష ప్రసాదం

## (19 ఏప్రిల్ "అక్షయ తృతీయ" పర్వదినం శుభ సందర్భంగా)

భారతీయ హిందూ సంస్కృతి, సంప్రదాయంలో అత్యంత శుభప్రదమైనా పండుగగా అక్షయ తృతీయ (అలా తీజ్ లేదా కటి) పర్వదినానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నది. ప్రతి ఏటా వైశాఖ మాసంలో శుక్ల పక్షం మూడ్ల తిథి లేదా రోజు, అనగా 19 ఏప్రిల్ 2026న అక్షయ తృతీయను అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహించకపోవడం మన సంప్రదాయం. ఈ రోజున లక్ష్మీదేవిని ప్రత్యేక పూజలతో ఆరాధించడం వల్ల అష్టైశ్వర్యాలు కలుగుతాయని ప్రగాఢ విశ్వాసం. ఈ ఏడాది అక్షయ తృతీయకు ఎంతో విశిష్టత ఉందని, ఈ రోజు పంచమహాపురుష శుభయోగంతో (ఆనందం/శ్రేయస్సు, మూడు రెట్లు ఫలితం, ప్రారంభించిన పనులు పూర్తి కావడం, వృత్తి/సంపద/సౌఖ్యం, గౌరవం/ఆరోగ్యం పెరగడం) పాటు రాజభోగాలు ఏర్పడుతున్నాయని పండితులు వివరిస్తున్నారు. ఈ రోజు కొత్త ప్రారంభాలు, సంపద, శ్రేయస్సుకు చాలా అనుకూలంగా ఉందని నమ్మకం. ఈ పవిత్రమైన రోజున ప్రత్యేక పూజలు, ఉపవాసాలు, అన్నదానాలు, దానధర్మాలు, కొనుగోళ్లు చేయడం చాలా మంచిదని మనకు తెలుసు.

ఎన్నటికీ తరగని ఐశ్వర్య ప్రదాత - అక్షయ తృతీయ పండుగ :

"అక్షయ" అనగా 'క్షయం కానిది' లేదా 'ఎన్నటికీ తరగనిది' అని అర్థం. ఈ రోజు కొనుగోలు చేసిన వస్తువులు భవిష్యత్తులో పెరుగుతాయని మన నమ్మకం. అందువల్లనే ప్రతి అక్షయ తృతీయ రోజు బంగారం, వెండి, ఆభరణాలు, ఇత్తడి, భూమి, వాహనాలు కొనుగోలు చేయడం మన ఆచారంగా వస్తున్నది. అంతులేకుండా పెరిగే ఆశీర్వాదాలకు ప్రతీకగా అక్షయ తృతీయకు పేరుంది. ఈ రోజు బంగారం కొంటే అక్షయ పాత్రలో వేసినట్లా అభివృద్ధి చెందుతుందని నమ్మకం. అక్షయ తృతీయ ఒక సాధారణ పండుగ కాదని, ఇది జీవితంలో శుభారంభాలకు గొప్ప అవకాశమని ప్రగాఢ విశ్వాసం.

అక్షయ తృతీయ పర్వదిన ప్రాధాన్యం:

అక్షయ తృతీయ అనేక చారిత్రాత్మక సంఘటనలతో ముడిపడి ఉంది. ఇదే రోజున సుదాముడు (కుచేలుడు) అనే పేద బ్రాహ్మణుడు ద్వారకకు వెళ్లి, తన బాల్య మిత్రుడైన శ్రీకృష్ణుడిని కలుసుకోవడం, అయిన తెచ్చిన అటుకులను తినడం, ఏ సహాయం అడగనప్పటికీ అతనికి కన్నయ్య అపరిమిత సంపదను ప్రసాదించడం జరిగింది. శాశ్వత శ్రేయస్సు సాధనకు ఆధ్యాత్మిక శక్తితో కూడిన పనులను ప్రారంభించడానికి ఈ రోజు పరమ ఉత్తమమైనది. మహాలక్ష్మి సహస్రనామ అగ్ని హోమంతో పాటు ఆ దేవిని ఆరాధించడం శుభ ఫలితాలను ఇస్తుంది. అక్షయ తృతీయ అనేది విష్ణుమూర్తి 6వ అవతారమైనా పరశురాముడి జన్మదినంగా కూడా జరుపుకుంటారు. అదే విధంగా అన్నపూర్ణాదేవి పుట్టిన రోజుగా కూడా భావిస్తారు. మొదటి యుగమైన సత్యయుగం ముగిసిపోయి 2వ యుగమైన త్రేతాయుగం ప్రారంభమైనదని కూడా అక్షయ తృతీయకు విశిష్టత ఉన్నది. త్రేతాయుగంలో వామనుడు, పరశురాముడు, శ్రీ రాముడు వంటి హిందూ పౌరాణిక దేవతలు జీవించారని మనకు తెలుసు. వేద వ్యాసుడు మహాభారత రచనను ప్రారంభించిన రోజుగా, పవిత్ర గంగానది భూమిపైకి అవతరించిన రోజుగా కూడా అక్షయ తృతీయకు ప్రాధాన్యం ఉన్నది. ఇదే రోజున కుబేరుడు దైవ ఖజానా అధికారిగా నియమించబడినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఇదే పుణ్య గడియల్లో ఉత్తరాఖండ్‌లోకి చార్‌ధామ్ల ద్వారాలు కూడా దర్శనానికి తెరవబడతాయి.

జ్యోతిష్యుల ప్రకారం, వివాహాలు, గృహప్రవేశాలు, ప్రత్యేక వస్తువులు/లోహ ఆభరణాలపై భారీగా పెట్టుబడులు పెట్టడం, ప్రజలకు ఆర్థికంగా సహాయం చేయడం, ప్రత్యేక పూజలు, ఉపవాస దీక్షలు లాంటివి పాటించడం అనాదిగా కొనసాగుతోంది. మనం వాయిదా వేస్తూ వస్తున్న ఏదైనా ప్రత్యేక పనిని ప్రారంభించడానికి 2026 అక్షయ తృతీయ ఎంతగానో శుభప్రదమైనదని నమ్ముతూ సత్కార్యాలు మొదలు పెట్టడం, పూర్తి శ్రేయస్సును పొందండి. నేటి అక్షయ తృతీయ మన ఇంటిని, ఒంటిని బంగారంగా మార్చారని కోరుకుందాం.



-మధుపాళీ
9949700037

# భారతీయ నౌకలు విదేశీ బీమాపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించనున్న బీమా పూల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రి వర్గ సమావేశంలో 'భారత్ మారిటైమ్ ఇన్సూరెన్స్ పూల్' (బీఎంఐ పూల్) ఏర్పాటుకు అధికారికంగా ఆమోదం లభించింది. నిరంతర సముద్ర బీమా కవరేజీని కల్పించేందుకు రూ. 12,980 కోట్ల సార్వభౌమ హామీతో ఈ పూల్ ఏర్పాటు చేయనున్నారు. అంతర్జాతీయంగా సముద్ర మార్గాల్లో అస్థిరత, భౌగోళిక రాజకీయ అనిశ్చితి ఉన్నప్పటికీ భారతీయ వాణిజ్యానికి ఎటువంటి అంతరాయం కలగకుండా చూడటమే దీని ప్రధాన లక్ష్యం. అంతర్జాతీయ ఓడరేవుల నుంచి భారతీయ ఓడరేవులకు సరుకు రవాణా చేసే నౌకలతో పాటు భారత్ నుంచి అంతరాజతీయ గమ్యస్థానాలకు సరుకు రవాణా చేసే నౌకలకు అస్థిరమైన సముద్ర మార్గాల్లో ప్రయాణించేటప్పుడు కూడా సరసమైన ధరలో బీమా సౌకర్యం అందుబాటులో ఉండేలా ఈ పూల్ భరోసా ఇస్తుంది.

"ప్రపంచవ్యాప్త అస్థిరత, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల కారణంగా సముద్ర వాణిజ్యం తీవ్రంగా ప్రభావితమైంది. దీనివల్ల సరుకు, నౌకలకు నష్టపోయే ముప్పు పెరగడమే కాకుండా బీమా ఖర్చులు పెరగడం, బీమా నిరంతరాయంగా అందుబాటులో ఉండటంపై అనిశ్చితి నెలకొంది. అంతేకాకుండా చమురు కాలుష్య బాధ్యతలు, శిథిలాల తొలగింపు, సరుకు నష్టం, సిబ్బంది గాయాలు, స్వదేశానికి తరలింపు, ఢీకొనడం వల్ల కలిగే నష్టాలు వంటి తృతీయ పక్ష బాధ్యతలకు సంబంధించిన పీ-ఐ బీమా కోసం భారతీయ నౌకలు 'ఇంటర్నేషనల్ గ్రూప్ ఆఫ్ ప్రొటెక్షన్ అండ్ ఇండెమ్నిటీ (ఐజీపీ-ఐ) క్లబ్'పై ఎక్కువగా ఆధారపడుతున్నాయి. అందువల్ల ఆంక్షలు లేదా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా బీమా కవరేజీని నిలిపివేసిన పరిస్థితుల్లో కూడా దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూ వాణిజ్య కార్యకలాపాలను నిరంతరాయంగా కొనసాగించడానికి ఒక దేశీయ సముద్ర ప్రమాదాల బీమా పూల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడింది.

పైన పేర్కొన్న పరిస్థితుల దృష్ట్యా 'భారత్ మారిటైమ్ ఇన్సూరెన్స్ పూల్' (బీఎంఐ పూల్) ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇది భారత జెండా కలిగిన లేదా భారత నియంత్రణలో ఉన్న నౌకలకు, భారత్ నుంచి బయలుదేరే లేదా భారత్‌కు వచ్చే నౌకలకు వర్తిస్తుంది. దీనికి ప్రభుత్వ సార్వభౌమ హామీ ఉంటుంది. ఈ పూల్ హాల్-మెషినరీ, కార్గో, పీ- ఐ, యుద్ధ ముప్పు వంటి అన్ని సముద్ర ప్రమాదాలను కవర్ చేస్తుంది. పూల్ సభ్యులుగా ఉన్న బీమా సంస్థలు సుమారు రూ. 950 కోట్ల మొత్తం అండర్ రైటింగ్ సామర్థ్యాన్ని ఉపయోగించి పాలసీలను జారీ చేస్తాయి. ఈ పూల్ ద్వారా బాధ్యతాయుతమైన బీమాను స్థానికంగా నిర్వహించడం.. భారతీయ షిప్పింగ్ పరిస్థితులు, నియంత్రణ అవసరాలకు అనుగుణంగా బీమాను రూపొందించడం సులభతరం అవుతుంది. అంతేకాకుండా భారతదేశంలోనే ప్రత్యేక మెరైన్ అండర్ రైటింగ్, క్లెయిమ్స్ నిర్వహణ, చట్టపరమైన నైపుణ్యాలను పెంపొందించడానికి ఇది దోహదపడుతుంది. ఇంకా ఈ పూల్ ఏర్పాటు, పనితీరును పర్యవేక్షించడానికి ఒక పాలక మండలిని ఏర్పాటు చేస్తారు. స్వయం సమృద్ధిని పెంపొందించడం, ఆంక్షలను తట్టుకునే సామర్థ్యాన్ని పెంచడం, మరింత మెరుగైన సార్వభౌమ నియంత్రణను నిర్ధారించడం వంటి ముఖ్య ఉద్దేశంతో ఈ దేశీయ బీమా సంస్థకు సార్వభౌమ హామీని అందించాలని ప్రతిపాదించారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించాలి.. వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి

### వాహనదారులకు పువ్వులు అందజేస్తూ వినూత్న ప్రచారం చేసిన పోలీసులు

కరీంనగర్, ఏప్రిల్ 18వాహనదారులకు గులాబీపూలు అందజేస్తూ.. జాగ్రత్తలు చెప్తూ వీణవంక పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా చివరి రోజైన శనివారం ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ, రోడ్డుపై ధాన్యం ఆరబోసిన చోట పోలీసులతో కలిసి హెల్మెట్ ధరించని, సీట్బెల్ట్ పెట్టుకోని వాహనదారులను ఆపి వారికి గులాబీ పూలు, హెల్మెట్ ధరించిన వారికి పండ్లు అందజేస్తూ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేసేటపుడు హెల్మెట్, ఫోర్ వీల్ నడిపేవారు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, లేకుంటే గాయపడిన పువ్వు ఎలా నలిగిపోతుందో హెల్మెట్ ధరించని వారు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించేటపుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా శక్తి సామర్థ్యాన్ని, తోడ్పాటును చాటిచెప్పే సంస్కృత సుభాషితాన్ని ప్రజలతో పంచుకున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: బలమైన భారత్‌కు గుర్తింపుగా మహిళా శక్తి నిలుస్తోందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. దేశంలోని తల్లులు, అక్కచెల్లెళ్లు, కుమార్తెలు వారి తిరుగులేని దృఢసంకల్పం, అంకితభావం, సేవాభావనలతో ప్రతి రంగంలో భారత్ గౌరవాన్ని పెంపొందిస్తున్నారని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి ఈ సందర్భంగా ఓ సంస్కృత సుభాషితాన్ని ప్రజలతో పంచుకున్నారు

ఈ శ్లోకం అంబికను ప్రార్థిస్తోంది.. ఏ దేవీమాత తన శక్తితో ఈ సంపూర్ణ జగత్తును వ్యాప్తి చెందేటట్లు చేశారో, ఏ దేవీమాత సకల దేవతా శక్తుల సమూహం తాలూకు సాక్షాత్ స్వరూపంగా వెలిశారో.. ఆ సమస్త దేవతలూ, మహర్షులూ పూజిస్తున్న అంబికా మాతకు మనం భక్తిపూర్వక ప్రణామాలను అర్పిద్దాం. ఆ జగదంబ మనను చల్లగా చూడు గాక అనే విన్నపం ఈ స్తుతిలోని భావం."మన నారీ శక్తి సాధికార భారత్‌కు ప్రతీక. దేశంలోని తల్లులూ, అక్కచెల్లెళ్లు, కుమార్తెలు తమ తిరుగులేని సంకల్ప శక్తి, అంకిత భావం, సేవాభావనలతో ప్రస్తుతం ప్రతి ఒక్క రంగంలోనూ భరతవర్షం గౌరవాన్ని ఇనుమడింపచేస్తున్నారు.

# అమూల్యమైన సేవలకు ఆపన్నహస్తం

### -మరణించిన హోంగార్డుల కుటుంబాలకు అండగా నిలిచిన పల్నాడు జిల్లా హోంగార్డులు
### -జిల్లా హోంగార్డులను అభినందించిన అదనపు ఎస్పీ సంతోష్



అమరావతి, ఏప్రిల్ 18:తోటి సహోద్యోగుల కుటుంబాలకు సహాయం చేయడానికి, మరణించిన హోంగార్డు కుటుంబాలకు ఒక్కరోజు వేతనం అందించిన పల్నాడు జిల్లా హోంగార్డులను జిల్లా అదనపు ఎస్పీ జెవి సంతోష్ అభినందించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం బాధిత కుటుంబాలకు జిల్లా అదనపు ఎస్పీ సంతోష్ చెక్కులను అందజేశారు. రాజుపాలెం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ గతేడాది అక్టోబర్ 25న బి విజయ్ కుమార్ (హెచ్ జి -82) అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది.

వి విజయ్ శోభన్ (హెచ్ జి ? 204) పల్నాడు జిల్లా నుండి గుంటూరు జిల్లా కు అటాచ్మెంట్ మీద వెళ్ళి విధులు నిర్వర్తిస్తూ గతేడాది అక్టోబర్ 28 న అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. వారివురి కుటుంబాలకు పల్నాడు జిల్లాలోని హోంగార్డులు అందరూ వారి ఒక రోజు వేతనం మొత్తం రూ. 5,00,000/- ల చొప్పున సత్తెనపల్లి టౌన్ పోలీసు స్టేషన్ లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న విజయ్ కుమార్ భార్య అయిన జ్యోతికి, ప్రస్తుతం ఉద్యోగం కొరకు నల్గొండ జిల్లాలో ఎన్ బి ఎంక్వయిరీ జరుగుచున్న విజయ్ శోభన్ భార్య అయిన శ్రీలేఖలకు జిల్లా అదనపు ఎస్పీ సంతోష్ చేతుల మీదుగా చెక్కులు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ సంతోష్ మాట్లాడుతూ సాటి హోంగార్డ్లకు సహాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన పల్నాడు జిల్లా హోం గార్డులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు ఆర్ఐ ఎన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు, పశ్చిమ బెంగాల్లో రూ.865 కోట్లకుపైగా స్వాధీనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ శాసనసభల సాధారణ ఎన్నికలతో పాటు ఉప ఎన్నికల షెడ్యూల్‌ను మార్చి 15న భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రకటించింది.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (ఎంసీసీ) కచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాలను ఎన్నికల సంఘం ఆదేశించింది.

ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు వాటి సరిహద్దు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ప్రధాన కార్యదర్శులు, ప్రధాన ఎన్నికల అధికారులు, డీజీపీలు, చట్ట అమలు సంస్థల అధిపతులు, ఇతర ఉన్నతాధికారులతో భారత ఎన్నికల సంఘం ఇప్పటికే పలు సమీక్షా సమావేశాలు నిర్వహించింది. హింస, బెదిరింపులు, ప్రలోభాలకు తావులేని విధంగా ఎన్నికలు నిర్వహించాలని అధికారులను ఆదేశించింది.

దీనిని పర్యవేక్షించేందుకు ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లోపు స్పందించడానికి పశ్చిమ బెంగాల్ (2,728), తమిళనాడు (2,283) రాష్ట్రాల్లో కలిపి మొత్తం 5,011 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దించారు.

అలాగే వివిధ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడానికి మొత్తం 5,363 (బెంగాల్‌లో 3,142, తమిళనాడులో 2,221) స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలను ఏర్పాటు చేశారు.

# పోలీసు స్టేషన్లలో స్వచ్ఛాంధ్ర .. స్వర్ణాంధ్ర కార్యక్రమం

### -విస్తృత శుభ్రత కార్యక్రమాలు నిర్వహించిన పల్నాడు జిల్లా పోలీసులు



అమరావతి, ఏప్రిల్ 18: జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్ లలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి పోలీస్ స్టేషన్ లలోని గదులు, టేబుళ్లు, ర్యాకులు, రికార్డులు, ఇతర సామగ్రిని శుభ్రపరిచారు. స్టేషన్ పరిసరాలను స్వచ్ఛంగా ఉంచేందుకు ఊడ్చి పరిశుభ్రత పనులు చేపట్టారు. పాత రికార్డులను క్రమబద్ధీకరించడం, అవసరం లేని వ్యర్థ పదార్థాలను తొలగించడం, ఫైల్స్‌ను సక్రమంగా అమర్చడం వంటి చర్యలు చేపట్టారు.

పోలీస్ స్టేషన్ లలో శుభ్రతతో పాటు భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం కోసం ఎలక్ట్రికల్ వ్యవస్థలు, ఫైర్ సేఫ్టీ పరికరాలను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం పని సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ లు ప్రజలు నిత్యం సందర్శించే ప్రదేశాలు కాబట్టి వాటిని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.


అదేవిధంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధికి కీలకమని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించడంలో పోలీస్ శాఖ సైతం చురుకుగా పాల్గొంటుందని, భవిష్యత్తులో శుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తూ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, హరిత కార్యక్రమాలను ప్రోత్సహించడం వంటి చర్యలను కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నీ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు వాడే యూరియాను వాడవద్దు




అమరావతి, ఏప్రిల్ 18: వ్యవసాయం నిమిత్తం రైతులకు ఇచ్చేటువంటి యూరియాను ఇండస్ట్రీస్ లో వాడుకూడదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.రవి ఇండస్ట్రీస్ యజమానులను హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా యూరియా (టెక్నికల్ గ్రేడ్) వాడే ఇండస్ట్రీస్ ను తనిఖీ నిర్వహణలో భాగంగా శనివారం రాప్తాడు మండల పరిధిలోని గొందిరెడ్డిపల్లి గ్రామం నందు ఎంఎస్ఎంఈ పార్క్ లో ఉన్న ఎం.ఎస్ పెయింట్స్ ను తనిఖీ చేశారు.

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.రవి మాట్లాడుతూ ఇండస్ట్రీస్ లో ఎవరైతే యూరియా (టెక్నికల్ గ్రేడ్) వాడుతున్నారో ఖచ్చితంగా టెక్నికల్ గ్రేడ్ నే వాడాలి అంతేగాని వ్యవసాయ కోసం రైతులకు ఇచ్చే యూరియాను ఎవరైనా వాడినట్టు బయట పడితే వారి ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని, చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డివిజన్ ఏడిఏ వెంకటకుమార్, టెక్నికల్ ఏఓ రాకేష్, రాప్తాడు వ్యవసాయ శాఖ అధికారి కృష్ణచైతన్య, ఏఈఓ రంజిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇంధన భద్రతే లక్ష్యంగా బొగ్గు మంత్రిత్వ శాఖ చర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'ఆత్మనిర్భర్ భారత్: ఇంధన భద్రత కోసం బొగ్గు' అంశంపై నేడు భాగస్వాముల సంప్రదింపుల సమావేశం జరిగింది. దీంతోపాటు 15వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలం ప్రక్రియను కూడా ప్రారంభమైంది. ఇది భారత ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో బొగ్గు రంగంలో స్వయం సమృద్ధిని పెంపొందించడంలో మరో కీలక మైలురాయిగా నిలిచింది. దేశ బొగ్గు రంగ భవిష్యత్తును తీర్చిదిద్దే సంస్కరణలు, సాంకేతిక పురోగతి, బొగ్గును వాయువుగా మార్చే ప్రక్రియ, సుస్థిరత, సమగ్ర వృద్ధి వంటి అంశాలపై విధానకర్తలు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, నిపుణులు, వాటాదారులు పాల్గొని చర్చించారు.

బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ విక్రమ్ దేవ్ దత్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అదనపు కార్యదర్శి, నామినేటెడ్ అధికారి శ్రీమతి రూపేందర్ బ్రార్, బొగ్గు నియంత్రణాధికారి శ్రీ సజీష్ కుమార్ ఎన్, మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, పారిశ్రామికవేత్తలు, బొగ్గు రంగానికి చెందిన కీలక వ్యక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

15వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలాన్ని బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ విక్రమ్ దేవ్ దత్ ప్రారంభించారు. 15వ విడతలో మొత్తం 11 బొగ్గు గనులను వేలం వేస్తున్నారు. వీటిలో 7 పూర్తిగా అన్వేషించిన గనులు, 4 పాక్షికంగా అన్వేషించిన గనులు ఉన్నాయి. వీటిలో 3 గనులను బొగ్గు గనుల (ప్రత్యేక నిబంధనలు) చట్టం 2015 (సీఎంఎస్‌పీ) కింద, 8 గనులను గనులు, ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) చట్టం 1957 (ఎంఎండీఆర్ కింద వేలం వేస్తున్నారు. ఇందులో 1 కోకింగ్ బొగ్గు గని ఉండగా, మిగిలిన 10 నాన్-కోకింగ్ బొగ్గు గనులు ఉన్నాయి. ఇవి ఉక్కు, విద్యుత్ వంటి కీలక రంగాల అవసరాలను తీరుస్తాయి. అదనంగా 13వ విడత రెండో ప్రయత్నంలో మిగిలిపోయిన 6 బొగ్గు గనులను కూడా వేలం వేస్తున్నారు.

వేలం వేస్తున్న ఈ గనులు జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, తెలంగాణ వంటి బొగ్గు/లిగ్నైట్ నిక్షేపాలు కలిగిన రాష్ట్రాల్లో ఉన్నాయి. ఇవి గణనీయమైన పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు దేశీయంగా బొగ్గు లభ్యతను పెంచి, ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని భావిస్తున్నారు.

ఇప్పటివరకు 13 విడతల వాణిజ్య బొగ్గు గనుల వేలం ద్వారా 135 బొగ్గు గనులను బొగ్గు మంత్రిత్వ శాఖ విజయవంతంగా వేలం వేసింది. వీటి వార్షిక గరిష్ఠ ఉత్పత్తి సామర్థ్యం (పీఆర్‌సీ) సుమారు 325 మిలియన్ టన్నులుగా ఉంది. ఇది భారత బొగ్గు సామర్థ్యాన్ని వెలికితీయడంలో ఉన్న బలమైన వేగాన్ని ప్రతిబింబిస్తుంది.

బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ విక్రమ్ దేవ్ దత్ మాట్లాడుతూ.. బొగ్గు రంగంలో చేపట్టిన నిర్మాణాత్మక సంస్కరణలు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా ఉన్నాయని తెలిపారు. పారదర్శకత, సామర్థ్యం, బొగ్గు రంగం పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయడంపై నిరంతర దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. 2020లో వాణిజ్య బొగ్గు గనుల తవ్వకం విధానాలను ప్రవేశపెట్టడం ఈ రంగంలో ఒక విప్లవాత్మక మార్పుకు నాంది పలికిందని.. ఇది మెరుగైన పోటీకి, ప్రైవేటు రంగ భాగస్వామ్యానికి, దేశీయ పరిశ్రమలకు బొగ్గు లభ్యతను పెంచడానికి మార్గం సుగమం చేసిందని చెప్పారు. ఇప్పటి వరకు సాధించిన పురోగతిని వివరిస్తూ.. వేలం వేసిన గనుల సంఖ్య పెరగడం, పెట్టుబడిదారుల ఆసక్తి పెంపొందడం, దేశీయ సరఫరా వ్యవస్థ బలోపేతం కావడం వంటి గణనీయమైన ఫలితాలను ఈ విధానం అందించిందని పేర్కొన్నారు. వరుసగా జరుగుతున్న వేలం రౌండ్లలో పాల్గొనేవారి సంఖ్య నిలకడగా పెరుతుండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇది భాగస్వాములలో బలమైన, పెరుగుతున్న నమ్మకాన్ని సూచిస్తోందని అన్నారు. ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖల సమన్వయంతో కూడిన విధానం గురించి ఆయన ప్రస్తావించారు. విధానపరమైన అడ్డంకులను తొలగించడంలో, నియంత్రణ ప్రక్రియలను సరళీకరించడంలో, అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించడంలో వివిధ మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమల భాగస్వాముల మధ్య సమన్వయం, సహకార ప్రయత్నాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సమష్టి ప్రయత్నాలు బొగ్గు ఉత్పత్తిని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడమే కాకుండా దేశ ఆర్థిక వృద్ధి పథానికి గణనీయంగా దోహదపడతాయని ఆయన తెలిపారు.

సుస్థిరత, సమాజ సంక్షేమం, సాంకేతిక పురోగతి వంటి అనేక అంశాలపై మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందని శ్రీ దత్ వివరించారు. శాస్త్రీయ పద్ధతిలో గనుల మూసివేత ప్రాముఖ్యతను ఆయన తెలిపారు. బొగ్గు తవ్వకం పూర్తయిన ప్రాంతాలను కేవలం ఖాళీ ప్రదేశాలుగా వదిలేయకుండా, వాటిని అందరి భాగస్వామ్యంతో పచ్చని ఆవాసాలుగా మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. తద్వారా పర్యావరణాన్ని పునరుద్ధరించడమే కాకుండా, స్థానిక ప్రజల సంక్షేమానికి, దీర్ఘకాలిక సామాజిక స్థిరత్వానికి భరోసా ఇవ్వవచ్చని తెలిపారు. బొగ్గు నిక్షేపాలు ఉన్న ప్రాంతాల్లో సానుకూల మార్పు తీసుకురావడంలో సీఎస్ఆర్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, స్థానిక ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి, ఆ ఫలాలను పొందేలా చేయడానికి ఈ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని అన్నారు. సాంకేతికత పరంగా బొగ్గును స్వచ్ఛమైన, అత్యంత సమర్థవంతమైన మార్గంలో వినియోగించుకోవడానికి బొగ్గు గ్యాసిఫికేషన్‌పై ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాన్ని వివరించారు. దీనికి 'వయబిలిటీ గ్యాప్ ఫండింగ్' వంటి విధానపరమైన చర్యల మద్దతు ఉందని, గత వేలం రౌండ్లలోనే భూగర్భ బొగ్గు గ్యాసిఫికేషన్ బ్లాకులను కేటాయించినట్లు గుర్తు చేశారు. మారుతున్న ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా భారత ఇంధన భద్రతను కాపాడుకోవడానికి దేశీయ బొగ్గు ఉత్పత్తిని పెంచడం ఎంతో ముఖ్యమని ఆయన చెప్పారు. రాబోయే వాణిజ్య బొగ్గు గనుల వేలం దశలలో భాగస్వాములందరూ చురుగ్గా పాల్గొనాలని, ఈ రంగం వృద్ధికి అర్థవంతమైన సహకారాన్ని అందిస్తూ.. పటిష్టమైన, సమగ్రమైన, స్వయం సమృద్ధి కలిగిన బొగ్గు రంగం వైపు సమష్టిగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీమతి రూపేందర్ బ్రార్ ప్రసంగిస్తూ.. నిర్ణయాత్మకమైన, భవిష్యత్తు కార్యాచరణతో కూడిన దిశానిర్దేశం చేశారు. వృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు, సామాజిక శ్రేయస్సుకు మధ్య సమతుల్యతను పాటిస్తూ.. బాధ్యతాయుతమైన విధానంతో బొగ్గు ఉత్పత్తిని వేగవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఉత్పత్తి పరిమాణం ఎంత పెరిగినా, అది సుస్థిరతతో కూడి ఉండాలని చెప్పారు. బొగ్గు రంగంలో చేపట్టిన సంస్కరణల విప్లవాత్మక ప్రభావాన్ని వివరిస్తూ.. పారదర్శకత, స్థిరమైన విధానాలు, సులభతర వాణిజ్యం అనేవి పెట్టుబడులను ఆకర్షించడానికి, పోటీని పెంచడానికి, కొత్త ఆర్థిక మార్గాలను అన్వేషించడానికి కీలకమని చెప్పారు. ప్రపంచంలోనే భారత్ రెండో అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారుగా ఉన్నప్పటికీ.. ఈ రంగానికి అంతకు మించిన సామర్థ్యం ఉందని, ఉపాధి కల్పనకు, పారిశ్రామిక వృద్ధికి, జాతీయ ఇంధన భద్రతకు బొగ్గు రంగం ఒక శక్తిమంతమైన ఇంజిన్ లాంటిదని ఆమె పేర్కొన్నారు.

ఆవిష్కరణలపై దృష్టి సారిస్తూ.. ఉపరితల, భూగర్భబొగ్గు వాయువీకరణ మార్గాలను ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. భూగర్భ బొగ్గు వాయువీకరణ కోసం అవసరమైన మార్గదర్శకాలను ఇప్పటికే జారీ చేశామని, ఇటువంటి ప్రాజెక్టులను సులభతరం చేయడానికి కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఇప్పటికే సూచన నియమావళి విధానాలను అందించిందని ఆమె పేర్కొన్నారు. శాస్త్రీయ పద్ధతిలో గనుల మూసివేత ప్రాముఖ్యతను వివరించారు. గనుల తవ్వకం పూర్తయిన తర్వాత ఆ భూమిని బాధ్యతాయుతంగా వినియోగించడం ద్వారా ఆ ప్రాంతాలను సమాజానికి ఉపయోగపడే ఆస్తులుగా మార్చాలని ఆమె సూచించారు. బాధ్యత, మానవీయ కోణాలకు తగిన ప్రాధాన్యతనిస్తూ.. పర్యావరణ పునరుద్ధరణను, దీర్ఘకాలిక సామాజిక స్థిరత్వాన్ని నిర్ధారించాలని కోరారు. మొత్తం రంగాన్ని ఏకీకృతం చేసే విధానాన్ని బలపరుస్తూ.. సామర్థ్యాన్ని పెంచడానికి, ఉత్తమ పద్ధతులను అవలంబించడానికి, సుస్థిర గనుల తవ్వకం సాంకేతికతలను విస్తరించడానికి ప్రభుత్వం, పరిశ్రమలు, భాగస్వాముల మధ్య మధ్య సహకారం అవసరమని తెలిపారు. భాగస్వాములందరూ చురుగ్గా పాల్గొని, తమ అభిప్రాయాలను పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సంప్రదింపుల సమావేశం దృఢమైన, సమగ్రమైన, స్వయం సమృద్ధి కలిగిన బొగ్గు పర్యావరణ వ్యవస్థ వైపు ఒక అర్థవంతమైన అడుగు కావాలని ఆకాంక్షించారు.

ఈ భాగస్వాముల సంప్రదింపుల సమావేశం బొగ్గు రంగ పరివర్తనకు సంబంధించిన కీలక అంశాలపై లోతైన చర్చలకు వేదికైంది. సామర్థ్యాన్ని, విలువను పెంచడానికి సాంకేతికతను అవలంబించడం, ఆవిష్కరణలు, బొగ్గు వాయువీకరణ వంటి అంశాలపై ప్రధానంగా చర్చలు జరిగాయి. అలాగే పునరావాసం, పునరావాస కల్పన, భూమిని ఇతర అవసరాలకు వినియోగించడం, కార్మిక సంక్షేమం, కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్), సమాజాలతోపాటు వాటాదారులందరినీ కేంద్ర బిందువుగా చేసుకుని సాగే న్యాయబద్ధమైన మార్పు ద్వారా సమగ్ర వృద్ధిని సాధించడంపై చర్చించారు. దీనితో పాటు పర్యావరణహిత గనుల తవ్వకం, పర్యావరణ బాధ్యతను ప్రోత్సహించే సుస్థిర చర్యలపై కూడా దృష్టి సారించారు. ఈ కార్యక్రమాలన్నీ ఆధునిక, బాధ్యతాయుతమైన, భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉన్న, స్వయం సమృద్ధి కలిగిన బొగ్గు రంగానికి సంబంధించిన ఒక సమగ్ర ప్రణాళికను ప్రతిబింబించాయి. చర్చల అనంతరం భాగస్వాములతో పరస్పర ప్రశ్నోత్తరాల సమయం నిర్వహించారు. ఇది అభిప్రాయాల మార్పిడికి ఒక విలువైన వేదికను అందించింది.

బొగ్గు మంత్రిత్వ శాఖ ఈ రంగాన్ని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా, దృఢమైన, అంతర్జాతీయంగా పోటీ పడగలిగే బొగ్గు పర్యావరణ వ్యవస్థ వైపు నడిపిస్తోంది. 15వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలం కొత్త పెట్టుబడి మార్గాలను అన్వేషించేదుకు, దేశీయ ఉత్పత్తిని పెంచేందుకు, దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ సంప్రదింపుల సమావేశం నిరంతర భాగస్వామ్యం, ఆవిష్కరణలు సుస్థిర పద్ధతుల పట్ల మంత్రిత్వ శాఖకు ఉన్న నిబద్ధతను చాటిచెప్పడమే కాకుండా, అభివృద్ధి చెందుతున్న ప్రపంచ వాస్తవాలు, జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా బొగ్గు రంగం అభివృద్ధి చెందేలా చూస్తుంది.

# రైతుల ప్రయోజనాలే పరమావధి: శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదేశాలతో
# నాసిరకం విత్తనాలపై నున్హెమ్స్ సంస్థపై ఎఫ్ఐఆర్ నమోదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ధార్, ఖర్గోన్ జిల్లాలకు చెందిన రైతులు, కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్‌ను న్యూఢిల్లీలో కలిశారు. కాకర సాగులో నాసిరకం విత్తనాలు, మొక్కల వల్ల భారీగా నష్టపోయినట్లు మంత్రికి వివరించారు. ఈ సమస్యను తీవ్రంగా పరిగణించిన శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్.. ఇది రైతుల జీవనోపాధిపై జరిగిన దాడి అని పేర్కొన్నారు. బాధిత రైతులకు తగిన పరిహారం అందేలా చూడాలని, బాధ్యులైన కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మంత్రి ఆదేశాల మేరకు తక్షణమే పరిపాలనా చర్యలు చేపట్టారు. దీనికి సంబంధించి హైదరాబాద్‌లోని నున్హెమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై ధార్ జిల్లాలోని మనవార్ పోలీసుస్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

రైతుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యత అని కేంద్రమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. నాసిరకం కాకర విత్తనాలు, మొక్కల వల్ల పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన మధ్యప్రదేశ్‌లోని ధార్, ఖర్గోన్ జిల్లాల రైతుల ఆవేదనను తెలుసుకున్న అనంతరం.. నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, వీలైనంత త్వరగా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. ఇందుకు కారణమైన కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ ఆదేశాల మేరకు పరిపాలనాపరమైన చర్యల్లో వేగం పెరిగింది. ధార్ జిల్లాలోని మనవార్ పోలీసుస్టేషన్‌లో 266 సంఖ్యతో ఎఫ్ఐఆర్ నమోదైంది. బీఎన్ఎస్-2023లోని సెక్షన్లు 318(4), 324(5), నిత్యావసర వస్తువుల చట్టం-1955లోని సెక్షన్లు 3, 7.. విత్తనాల చట్టం-1966లోని సెక్షన్ 19 ప్రకారం కేసును నమోదు చేశారు. తెలంగాణలోని హైదరాబాద్‌కు చెందిన నున్హెమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను నిందితుడిగా పేర్కొన్నారు.

రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. నవంబర్ 2025లో వివిధ నర్సరీలు, వ్యవసాయ సేవా కేంద్రాల నుంచి సదరు కంపెనీకి చెందిన విత్తనాలను, మొక్కలను కొనుగోలు చేశారు. విత్తనాలు, మొక్కలను నాటిన తర్వాత ఆశించిన స్థాయిలో కాకర పంట దిగుబడి రాలేదు. కాయలు చిన్నవిగా ఉండి, పసుపు రంగులోకి మారి, కోత సమయానికన్నా ముందుగానే రాలిపోయాయి. పంట దిగుబడి భారీగా తగ్గటంతో ఫిబ్రవరి 17, 2026న రైతులు ఫిర్యాదు చేశారు.

వ్యవసాయ శాస్త్రవేత్తలు, సంబంధిత అధికారులు దర్యాప్తు చేపట్టారు. ధ్రువీకరించిన విత్తనాల పేరుతో నాసిరకం విత్తనాలను, నాణ్యత లేని మొక్కలను రైతులకు విక్రయించారని, దీనివల్ల రైతులు ఆర్థికంగా భారీగా నష్టపోయి నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

న్యూఢిల్లీలో విషయం తెలుసుకున్న శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ తక్షణమే స్పందించారు. ఇది కేవలం పంట నష్టానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని.. రైతుల నమ్మకం, శ్రమ, పెట్టుబడిని దెబ్బతీయటమని పేర్కొన్నారు. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన ఆయన.. నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి, సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు. వీటితో పాటు నాసిరకం కాకర విత్తన రకం "రుబాస్టా"పై నిషేధం విధించాలని స్పష్టం చేశారు.

రైతుల విషయంలో జరిగే అన్యాయాన్ని, నిర్లక్ష్యాన్ని, మోసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, బాధిత రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు. రైతుల సమస్యలు నేరుగా కేంద్రమంత్రి దృష్టికి వెళ్లినప్పుడు అవి లాంఛనప్రాయంగా కాకుండా రైతులకు నష్టపరిహారం, బాధ్యులపై కఠిన చర్యల వంటి నిర్ణయాత్మక పరిష్కారం లభిస్తుందని.. ధార్, ఖర్గోన్ రైతుల సమస్య స్పష్టం చేసింది.

రైతు సమస్యల తక్షణ పరిష్కారం, నాసిరకం, నకిలీ విత్తనాలు, వ్యవసాయ ఉత్పత్తులపై కఠిన చర్యలు తీసుకోవటం, రైతుల సమస్యలను త్వరగా పరిష్కరించటంపై శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ఎల్లప్పుడూ చెబుతుంటారు. విత్తనాలు, వ్యవసాయ ఉత్పాదకాల నాణ్యత విషయంలో రాజీపడి.. రైతుల కష్టాన్ని, పంటలను, వారి భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర పై ర్యాలీ



అమరావతి, ఏప్రిల్ 18: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాప్తాడు మండల కేంద్రంలోని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వచ్ఛఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ జల వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ప్రజలు పాల్గొని నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణ, పచ్చదనం పెరుగుదల వంటి అంశాలతో పాటు కళాశాలలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు అశోక్ బాబు, అచ్యుతనంద బాబు, ఏవో కృష్ణ చైతన్య, ఫీల్డ్ అసిస్టెంట్ శివయ్య, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# వారసత్వ సంపదను కాపాడుకోవడం మన బాధ్యత..

**-కొండపల్లిలో అట్టహాసంగా బొమ్మల పండుగ ప్రారంభం**
**-కొండపల్లి ఖిల్లా, బొమ్మలు మన సంస్కృతికి ప్రతిబింబాలు**
**-హస్తకళాకారులే నిజమైన వారసత్వ సంరక్షకులు**
**-నూతన ఆవిష్కరణలకు రూ.5 లక్షల ప్రోత్సాహకాలు.**
**-మైలవరం ఎమ్మెల్యే వసంత**

అమరావతి, ఏప్రిల్ 18:కొండపల్లి బొమ్మలు, కొండపల్లి ఖిల్లా మన వారసత్వ సంపదని వీటిని ఆదరించి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మైలవరం శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండపల్లి బొమ్మల కాలనీలో బొమ్మల పండుగను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధతో కలిసి ఎమ్మెల్యే వసంత శనివారం ప్రారంభించారు. ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

స్థానికంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్, బొమ్మల తయారీ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా బొమ్మల పండుగను నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇది కేవలం బొమ్మల ప్రదర్శన మాత్రమే కాదని, మన చరిత్రను గుర్తు చేసుకునే రోజు అని, మన వారసత్వాన్ని కాపాడే సంకల్పం అన్నారు. మైలవరం నియోజకవర్గంలో ఉన్న కొండపల్లి ఖిల్లా మన ప్రాంతానికి గర్వకారణమని, మన చరిత్రకు ఖిల్లా ప్రతీకగా నిలుస్తోందన్నారు.

శతాబ్దాల క్రితం నిర్మించబడిన కోట మన సంస్కృతి, మన వైభవం, మన శౌర్యానికి దర్పణం పడుతున్నాయన్నారు. మన సంప్రదాయ కళకు ప్రతీక అయిన ఈ బొమ్మలు కేవలం ఆటబొమ్మలు కాదన్నారు. ఇవి మన సంస్కృతి, మన కళాకారుల ప్రతిభ, మన జీవన విధానాలు ప్రతిబింబిస్తున్నాయన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ హస్తకళను కాపాడటం మన బాధ్యత అన్నారు. తాను పాల్గొనే ప్రతి కార్యక్రమంలో కొండపల్లి బొమ్మలను జ్ఞాపికలుగా సమర్పిస్తూ కొండపల్లి బొమ్మలు మార్కెటింగ్ ను ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు.



దీనివల్ల కొండపల్లి బొమ్మలపై ఆధారపడి జీవిస్తున్న కళాకారులకు చేయూత లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా కొండపల్లి బొమ్మలను విశేషంగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. బొమ్మలను తయారు చేసే కళాకారులే మన నిజమైన వారసత్వ సంరక్షకులన్నారు. బొమ్మల కళాకారులను ప్రోత్సహించి వారి జీవనోపాధిని మరింత మెరుగుపర్చేందుకు తన వంతుగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ హస్తకళను యువతలోకి తీసుకెళ్లాలన్నారు. కొండపల్లి బొమ్మల తయారీలో నైపుణ్యత, సృజనాత్మకతో నూతన ఆవిష్కరణలు చేసే వారిని గుర్తించి మొదటి పది స్థానాల్లో నిలిచిన 10 మందికి వచ్చే ఏడాది ఇదే రోజున రూ.50 వేలు చొప్పున రూ.5 లక్షలు బహుకరిస్తామని ప్రకటించారు. కొండపల్లి ఖిల్లా అభివృద్ధి, సంరక్షణ కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తామన్నారు. టూరిజం అభివృద్ధితో పాటు మౌలిక వసతుల కల్పన, శుభ్రత, పరిరక్షణ అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా ప్రజల భాగస్వామ్యం తోనే వారసత్వాన్ని కాపాడటం సులభమ వుతుందన్నారు.కొండపల్లి ఖిల్లాకు గత ప్రభుత్వంలో చీకటి రోజులు వచ్చాయన్నారు. అంతకు ముందు సీఎం చంద్రబాబు ఇక్కడ లేజర్ షో ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. మన కొండపల్లి ఖిల్లాను కాపాడుకుందాం, మన బొమ్మలను ప్రోత్సహిద్దాం, మన వారసత్వాన్ని గర్వంగా ముందు కు తీసుకెళ్దాం అంటూ మైలవ రం నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. మన చరిత్రను కాపాడితేనే మన భవిష్యత్తు బలప డుతుందన్నారు. ఈ కార్య క్రమ ంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

అమరావతి, ఏప్రిల్ 18: ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా ఇంటెక్ కర్నూలు చాప్టర్ ఆధ్వర్యంలో నగరంలోని కేవీఆర్ హైస్కూల్, వి.ఆర్. కాలనీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఇంటెక్ ప్రతిజ్ఞ చేయించడంతో పాటు యంగ్ ఇంటెక్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ సందర్భంగా చాప్టర్ కన్వీనర్ బోయా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ చారిత్రక, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతలో వారసత్వ సంరక్షణపై అవగాహన పెంపు అత్యవసరమని తెలిపారు.

# లేపాక్షి ఆలయ చైర్మన్ మార్పుపై చర్చలు

## కొనసాగించాలని ప్రజల డిమాండ్

అమరావతి, ఏప్రిల్ 18: ప్రపంచ ప్రసిద్ధి చెందిన లేపాక్షి దేవాలయం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన చైర్మన్ కరణం రమానంద్‌ను మార్చే అంశంపై ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా



చర్చలు జోరందుకున్నాయి. ఆయనను కొనసాగించాలని స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలు కూడా అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కరణం రమానంద్ దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపించారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ప్రత్యేక పూజలు, అలంకరణలు, పండుగల నిర్వహణలో కొత్త ప్రమాణాలు నెలకొల్పారు. ముఖ్యంగా శరన్న వరాత్రులు, శివరాత్రి, లేపాక్షి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఆలయ ఖ్యాతిని మరింత పెంచారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మార్గదర్శకత్వంలో ఆయన చేపట్టిన చర్యల వల్ల భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగి, హుండీ ఆదాయం కూడా వృద్ధి చెందింది. పర్యాటకులకు ప్రత్యేక గైడ్‌లను ఏర్పాటు చేసి ఆలయ చరిత్రను పరిచయం చేయడం ద్వారా లేపాక్షి కీర్తిని దేశవ్యాప్తంగా వ్యాప్తి చేయడంలో కీలక పాత్ర పోషించారు. అంతేకాకుండా, వ్యక్తిగత నిధులతో కూడా ఆలయ అభివృద్ధికి తోడ్పడటం ఆయన నిబద్ధతను చూపిస్తోంది. వీఐపీలు, ప్రముఖులను సమర్థంగా స్వాగతించడం, స్థానికులకు అందుబాటులో ఉండటం వంటి అంశాల్లో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. ఇలాంటి సమయంలో ఆయనను మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనే వార్తలతో భక్తులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎవరూ చేయని విధంగా పదవికి గౌరవం తీసుకు వచ్చిన రమానంద్‌ను కొనసాగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే బాలకృష్ణ, వారి కార్యదర్శులు పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి, సమర్థులైన వ్యక్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. లేపాక్షి ఆలయ అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే కరణం రమానంద్‌ను కొనసాగించడమే ఉత్తమమని పలువురు పేర్కొంటున్నారు.

# చెరువుల అభివృద్ధిపై ఉన్నత స్థాయి సమీక్ష..




తిరుపతి, ఏప్రిల్ 18: తిరుపతి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా, నేడు తిరుపతిరూరల్ అవిలాల ట్యాంక్ బండ్ అభివృద్ధి, పేరూరు చెరువు నుండి అవిలాల చెరువుకు నీటి అనుసంధానం కల్పించడంపై తుడా, నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి అధికారులకు తగిన సూచనలు, సలహాలు చేస్తూ స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు.

ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్, రెవెన్యూ, తుడాకి సంబంధించిన ల్యాండ్ అక్విజిషన్, ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు ఉమ్మడిగా క్షేత్రస్థాయిలో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. పేరూరు చెరువు నుండి అవిలాల వరకు నీటి మళ్లింపు, అనుసంధానం ద్వారా నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. అవిలాల ట్యాంక్ బండ్‌ను పర్యాటక పరంగా, ప్రజల వినోదం కోసం మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ఇంజనీరింగ్ పనులపై సుదీర్ఘంగా చర్చించారు. వనరుల పరిరక్షణతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పటిష్టమైన చర్యలు తీసుకుని, ప్రజలకు ఉపయోగపడే స్థిరమైన, శాశ్వత అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. శెట్టిపల్లి భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని, పారదర్శకత ఉండేలా చూడాలని అధికారులకు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ డా యన్ వి శ్రీకాంత్ బాబు, ఎస్ ఈ రవీంద్రయ్య, సీపిఓ దేవికుమారి, భూసేకరణ అధికారి సుజన, తుడా ప్లానింగ్, ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఈ ఈ వెంకటేశ్వర ప్రసాద్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీలో ముగిసిన సైన్య కమాండర్ల సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:ప్రతి ఏటా రెండు సార్లు నిర్వహించే సైన్య కమాండర్ల సమావేశాన్ని (ఏసీసీ) ఈ సంవత్సరం ఏప్రిల్ 13న మొదలుపెట్టి, ఏప్రిల్ 16న పూర్తి చేశారు. సైన్య దళాల ప్రధానాధికారి (సీఓఏఎన్) అధ్యక్షత వహించారు. సైన్యంలో ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కేబినెట్ సెక్రటరీ, రక్షణ దళాల ప్రధానాధికారి, ఎన్ఎస్ఏబీ చైర్మన్ సహా సీనియర్ అధికారులతో పాటు నౌకాదళ ప్రధానాధికారి ప్రసంగించారు. 'రాబోయే కాలానికి దళాలను సన్నద్ధంగా ఉంచే' దృష్టికోణానికి అనుగుణంగా భారత సైన్యం 2026 సంవత్సరాన్ని 'నెట్‌వర్కింగ్, డేటా సెంట్రిసిటీ సంవత్సరం'గా ప్రకటించింది.

ఈ సమావేశంలో ఆధునికీకరణ, యుద్ధ కార్యకలాపాల్లో సాంకేతికత వినియోగం, సిద్ధాంతాలు, శిక్షణ సంబంధ అవసరాలు, వీటితో పాటే నిర్వహణ కార్యకలాపాల సన్నద్ధతను మెరుగుపరచడం, సరికొత్త భద్రతా సవాళ్లను ఎదుర్కోవడం కోసం నెట్‌వర్కింగ్, డేటా సెంట్రిసిటీ వంటి వివిధ అంశాలపై చర్చించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో అందివచ్చిన పాఠాలు, ప్రపంచమంతటా నెలకొన్న వర్తమాన స్థితిగతులను పరిగణనలోకి తీసుకుంటూ, సైన్యంలోని సీనియర్ నాయకత్వం మానవ రహిత వాయు వ్యవస్థలు, (యూఏఎస్) మానవ రహిత వాయు వ్యవస్థల నిరోధ ప్రణాళిక (సీ-యూఏఎస్)ల ఉపయోగం సహా నిర్వహణ సామర్థ్యానికి సంబంధించిన ఆవశ్యకతపై కూడా దృష్టిని కేంద్రీకరించారు.

వక్తల్లో ప్రముఖులు మారుతున్న భౌగోళిక-రాజకీయ వాతావరణంతో పాటు సరికొత్తగా తెరమీదకు వస్తున్న ప్రపంచ, ప్రాంతీయ, అంతర్గత భద్రతలకు సంబంధించిన కోణాలను వివరించారు. ప్రపంచ సంఘర్షణల నుంచి నేర్చుకున్న పాఠాలను వారు ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, భారత వ్యూహాత్మక, భద్రత సంబంధి హితాలను ఖచ్చితంగా కాపాడుకోవడాన్ని నిర్ధారించడం కోసం "కఠోర శక్తి"ని రూపొందించుకోవాల్సి ఉందని స్పష్టం చేశారు. వారు అంతర-మంత్రిత్వ స్థాయి సమన్వయం, పౌర-సైన్య సంస్థల మధ్య మెరుగైన సమన్వయంతో పాటు సంక్లిష్ట భద్రతా సవాళ్లకు సమన్వయపూర్వక జాతీయ పరిష్కారాన్ని వెతకడం కోసం "సమగ్ర దేశ వైఖరిని అవలంబించాలని కూడా సూచించారు. నరఫరాల వ్యవస్థ ప్రస్తుతం సంక్షోభానికి గురైనందువల్ల, దీర్ఘకాలిక వ్యూహాత్మక పటిష్ఠతను నిర్ధరించడానికి రక్షణ రంగంలో స్వయంసమృద్ధిని బలోపేతం చేసుకోవాలనీ, స్వదేశీ ఉత్పాదన సామర్థ్యాల్ని పెంపొందించుకోవడం తక్షణావసరమని చర్చల్లో తీర్మానించారు.

# సీఎం జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం

## -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



విజయవాడ, ఏప్రిల్ 18: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 20న సోమవారం ఇబ్రహీంపట్నంలో రక్తదాన శిబిరంతో పాటు, ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో దీనికి సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శనివారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్, తెలుగుదేశం పార్టీ-మైలవరం నియోజకవర్గం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి అంటూ పిలుపునిచ్చారు. ముత్తవరపు స్వర్ణ ఏసీ కన్వెన్షన్, రింగ్ సెంటర్, ఇబ్రహీంపట్నంలో ఉదయం 8:30 నుండి సాయంత్రం 4:00 వరకు ఈ శిబిరాలు కొనసాగుతాయన్నారు.

సాధారణ వ్యాధులు, గుండె, క్యాన్సర్, చెవి, కంటి, దంత, ఎముకల పరీక్షలు, షుగర్, బీపీ, రక్త పరీక్షలు, ఉచిత వినికిడి పరీక్షలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేస్తామని అన్నారు. మైలవరం నియోజకవర్గంలోని నభ్యులంతా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

# పశ్చిమాసియా భౌగోళిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో రిలీఫ్ పథకం పరిధిని విస్తరించిన ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ ప్రాంతంతో పాటు దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో సముద్ర రవాణాపై పడుతున్న నిరంతర ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రిలీఫ్ (ఎగుమతుల సులభతరం కోసం ప్రతిస్పందన సామర్థ్యం, రవాణా చర్యలు) పథకం కింద అర్హత కలిగిన దేశాల జాబితాను ప్రభుత్వం విస్తరించింది. ఇది ఎగుమతి ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం) కింద చేపట్టిన ఒక కాలపరిమితితో కూడిన కార్యక్రమం.

గల్ఫ్, పశ్చిమాసియా సముద్ర మార్గాల్లో తలెత్తిన అంతరాయాల వల్ల తీవ్రంగా పెరిగిన సరుకు రవాణా ఛార్జీలు, అధికమైన బీమా ప్రీమియంలు, యుద్ధ సంబంధిత ఎగుమతి ముప్పుల వల్ల ప్రభావితమైన భారతీయ ఎగుమతిదారులకు మద్దతు ఇచ్చే లక్ష్యంతో 2026 మార్చి 19న రిలీఫ్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం అంతరాయాల కాలంలో ఇప్పటికే జరిగిన రవాణాతోపాటు భవిష్యత్తులో జరగబోయే ఎగుమతులతో సహా ఎగుమతి వ్యవస్థ అంతటా క్రమబద్ధమైన మద్దతును అందిస్తుంది.

రిలీఫ్ పథకం ఈసీజీసీ సంస్థగా అమలు అవుతోంది.. దీని ద్వారా ఇప్పటికే బీమా ఉన్న ఎగుమతిదారులకు మద్దతు ఇవ్వడంతో పాటు, కొత్తగా పంపే సరుకులకు బీమా సౌకర్యం కల్పిస్తారు. ముఖ్యంగా రవాణా ఛార్జీలు, బీమా అదనపు భారంపెరగడం వల్ల ఇబ్బంది పడుతున్న ఎంఎస్ఎంఈ ఎగుమతిదారులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది.

ఈ పథకం పరిధిని పెంచుతూ తాజాగా ఈజిప్ట్, జోర్డాన్ దేశాలను కూడా ఈ జాబితాలో చేర్చారు. రిలీఫ్ పథకం నిబంధనల ప్రకారం ఈ దేశాలకు నేరుగా పంపే సరుకులకు లేదా అక్కడ ఆగి వేరే చోటికి వెళ్లే సరుకులకు కూడా దీని ప్రయోజనాలు అందుతాయి.

అంతేకాకుండా 2026 ఏప్రిల్ 15న విడుదల చేసిన కొత్త ప్రకటన ద్వారా ఈసీజీసీ బీమా మద్దతుకు సంబంధించి రిలీఫ్ పథకంలోని భాగం-ఎ పరిధిని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2026 మార్చి 16 తర్వాత కొత్తగా ఈసీజీసీ మొత్తం టర్నోవర్ పాలసీ తీసుకున్న ఎగుమతిదారులు కూడా భాగం-ఎ కింద బీమా మద్దతు పొందడానికి అర్హులు. ఈ వివరణ ద్వారా మరింత స్పష్టతనివ్వడంతోపాటు.. కొత్తగా ఎగుమతి వ్యాపారంలోకి వచ్చేవారు లేదా కొత్తగా పాలసీ తీసుకున్న వారు కూడా లబ్ధి పొందాలనే ఉద్దేశంతో ఇచ్చారు.

ఈ చర్యలు ఆ ప్రాంతంలో మారుతున్న అంతర్జాతీయ వాణిజ్య, రవాణా పరిస్థితులపై ప్రభుత్వం నిరంతరంగా చేస్తున్న సమీక్షను, ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి కట్టుబడి ఉందని తెలియజేస్తున్నాయి. రిలీఫ్ పథకం పరిధిని భౌగోళికంగా విస్తరించడం ద్వారా పశ్చిమాసియా, ఉత్తర ఆఫ్రికా ప్రాంతాల్లో ఎగుమతులు చేసే వారికి ప్రస్తుత అంతరాయాల సమయంలో తగిన మద్దతు లభిస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

ఈ విస్తరణ వల్ల ఎగుమతి రంగం మరింత బలోపేతం అవుతుందని, వాణిజ్య ప్రవాహం నిరంతరాయంగా కొనసాగుతుందని, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మధ్య భారతీయ ఎగుమతిదారులకు గొప్ప అండగా నిలుస్తుందని భావిస్తున్నారు.

# జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం..

## -బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




జగిత్యాల, ఏప్రిల్ 18: మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్ 'ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు.

అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.కేసీఆర్ జగిత్యాలలో సభ ఉంటే మేడి గడ్డలో రేవంత్ సభ ఏర్పాటు చేసుకున్నాడని విమర్శించారు.

రేవంత్ హైట్‌లో చిన్న అనుకున్న. కానీ రేవంత్‌ది చిన్న మెదడని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే హై బ్రిడ్, క్రాస్ బ్రిడ్ ఎమ్మెల్యేనా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు.ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ సభ విజయవంతమవుతుందని, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈనెల 20న కేసీఆర్ సాయంత్రం 5,30 నిముషాలకు చేరుకుంటారని వివరించారు. సుమరు గంట సేపు కేసీఆర్ సభ ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

# భ్రమరాంబిక అమ్మవారికి వెండి నాగాభరణం విరాళం



ఆదిలాబాద్, ఏప్రిల్ 18: జ్యోతిర్లింగాలలో ఒకటైన నంద్యాల జిల్లాలో వెలిసిన శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవారికి హైదరాబాదుకు చెందిన యం. నవ్యరవీంద్రారెడ్డి అయిదు శిరస్సులతో కూడిన వెండి నాగాభరణాన్ని దేవస్థానానికి విరాళంగా సమర్పించినట్లు దేవస్థానం కార్యనిర్వాణా అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

వెండి నాగాభరణం బరువు 2 కేజీల 400 గ్రాములుగా ఉందన్నారు. ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో దాతలు వీటిని అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు విజయస్వామి, ఉప ప్రధానార్చకులు యం. శివశంకరయ్య, పర్యవేక్షకులు గంజి రవి, అమ్మవారి ఆలయం ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునలకు అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనంతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# 'చిన్నారుల్లో వయస్సుతో పాటు వచ్చే మార్పులను గమనించాలి'

## -నల్లగొండ జిల్లా సంక్షేమ అధికారి కె.వి.కృష్ణవేణి

నల్గొండ, ఏప్రిల్ 18:అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే 6 నెలల నుండి 2 సంవత్సరాలలోపు చిన్నారుల వయస్సుకు తగినట్లుగా వారిలో వచ్చే మార్పులను గమనిస్తూ ఉండాలని నల్లగొండ జిల్లా సంక్షేమ అధికారి కె.వి.కృష్ణవేణి అన్నారు. శనివారం 8వ పోషణ పక్వాడ కార్యక్రమాన్ని శేర్‌బంగ్లా సెక్టార్ వారిగా హౌజింగ్‌బోర్డు కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నారుల్లో మాట, కదలికలు, స్పందన వారి వయస్సు ప్రకారం గమనిస్తూ అభివృద్ధి చేయాలని సూచించారు. ఆరు నెలల వయసులో చిన్నారులు చిరునవ్వుతో తిరగడం, సంవత్సరంలోపు పిల్లలు నడవడానికి ప్రయత్నం చేయడం, రెండు సంవత్సరాలలో వాళ్లు చిన్న చిన్న మాటలు మాట్లాడటం వంటివి ఎప్పటికప్పుడు గమనిస్తుండాలన్నారు. ఈ లక్షణాలు లేకపోతే వెంటనే తల్లిదండ్రులకు తెలియజేసి ఆ దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు.

తల్లిదండ్రులకు పిల్లలతో ఎక్కువగా మాట్లాడడం, ఆటలు ఆడించడం, ప్రేమగా చూసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. టీవీ, మొబైల్ ఎక్కువగా చూపించకుండా ఆటలు వాడేలా అక్షరాలు గుర్తుపట్టేలా వారికి నేర్పించేలా చూడాలన్నారు. చిన్నారుల అభివృద్ధికి సరైన పోషకాహారం కీలకమని తెలిపారు. ఈ నెల 9 నుంచి 23 వరకు జరిగే ఈ కార్యక్రమంలో తల్లి- శిశు పోషణ, ఆరోగ్య అవగాహనపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డ సీడీపీఓ తూముల నిర్మల, సూపర్‌వైజర్ మల్లేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు మందడి సరిత, బత్తుల మల్లికాంబ, కౌసర్, అజీమా, జ్యోతి, యాదమ్మ, నాగమణి, ప్రమీలా, విజయలక్ష్మి, సునీత, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

## -ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య

నల్గొండ, ఏప్రిల్ 18:రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని, రహదారి నియమాలు పాటిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని నల్లగొండ ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య అన్నారు. నల్లగొండ జిల్లాలో ప్రతి సంవత్సరం ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. విద్యార్థులకు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం ట్రాఫిక్ సిగ్నల్స్ ను గౌరవించడం. స్కూల్‌కు వెళ్లే సమయంలో ఇరుపక్కల చూసుకొని జాగ్రత్తగా దాటడం ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం కారులో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ వినియోగించడం, స్కూల్ బస్సులో ఎక్కడం, దిగడం సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.




జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో చివరి రోజు శనివారం పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అనే విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలలో

విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతను వివరించారు. చిన్న వయస్సులోనే రోడ్డు భద్రత నియమాలను తెలుసుకొని వాటిని కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆయన తెలిపారు. ప్రమాదం ఎప్పుడు వస్తుందో తెలియదని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ఫోన్ మాట్లాడుతూవల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, ట్రిపుల్ రైడింగ్ పై ప్రత్యేక హెచ్చరికలు చేశారు. టూటౌన్ ఎస్ఐ వై. సైదులు మాట్లాడుతూ ఆటో, టాక్సీ డ్రైవర్లు, బైక్ రైడర్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డు దాటే నియమాలపై ప్రజలకు డెమో ద్వారా వివరించారు.

# సూర్యాపేట డీఐఈఓగా సులోచన రాణి బాధ్యతలు స్వీకరణ

సూర్యాపేట అర్బన్, ఏప్రిల్ 18 : సూర్యాపేట జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసరుగా బి.సులోచన రాణి శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం పని చేస్తున్న డీఐఈఓ భాను నాయక్ నుండి ఆమె బాధ్యతలు స్వీకరించారు. సులోచన రాణి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ పదోన్నతిపై సూర్యాపేట డీఐఈఓగా వచ్చారు. ఈ సందర్భంగా ఆమెను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, లెక్చరర్స్, ఆయా సంఘాల నాయకులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ భాను నాయక్, రాజమోహన్, రమణారెడ్డి, యాదయ్య, ఆయా సంఘాల నాయకులు విడిఎస్ ప్రసాద్, డాక్టర్ మద్దిమడుగు సైదులు, గుంటుపల్లి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, వాసు, గురువయ్య, సైదులు, శ్రీధర్, జి.వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాసులు, జి.నవీన్ కుమార్, సిహెచ్.కృష్ణ, దశరథ, ప్రతాప్, ఉపేందర్, రవి, జనార్దన్ రెడ్డి, శ్రీను, సతీష్, శ్యామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

అందరి సహకారంతో ఇంటర్ విద్య మరింత బలోపేతం

నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డీఐఈఓ సులోచన రాణి మాట్లాడుతూ.. జిల్లాలో అందరూ ప్రిన్సిపాల్, అధ్యాపకలు, అధ్యాపకేతర సిబ్బంది సహకారంతో ఇంటర్ విద్యను మరింత బలోపేతం చేస్తానని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానన్నారు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరం ఇంకా అడ్మిషన్ల సంఖ్య మరింత పెంచాలని సూచించారు. అడ్మిషన్లు పెంచుటకు, అత్యధిక ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు.

# కృత్రిమ వీర్య నిక్షేపణం, టీకా మందు ఇప్పించడం, భారత్ పశుధన్ పోర్టల్ అంశాలపై కీలక జాతీయ సమావేశంతో పాటు కార్యశాల నిర్వహణ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:పశుగణ రంగంలో సంస్కరణలను అమలు చేయడానికి సంబంధించిన 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్' (ఎస్ఏఎస్‌సీఐ), కృత్రిమ వీర్య నిక్షేపణం, టీకామందు ఇప్పించడం, భారత్ పశుధన్ పోర్టల్ అంశాలపై ఒక సమీక్షా సమావేశాన్ని, కార్యశాల (వర్క్‌షాపు)ను న్యూఢిల్లీలోని కృషి భవన్‌లో ఈ రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వ పశు సంవర్ధకం, పాడి పరిశ్రమ విభాగం (డీఏహెచ్‌డీ) కార్యదర్శి శ్రీ నరేశ్ పాల్ గంగ్‌వార్ అధ్యక్షత వహించారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సీనియర్ అధికారులు, ప్రముఖులు ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఎస్ఏఎస్‌సీఐల భాగంగా పథకం ఉద్దేశాల వివరాలను చైర్‌పర్సన్ వివరించి, ప్రోత్సాహకాలను అందుకోవడానికి అవసరమైన షరతులను గురించి తెలియజేశారు. దీనికి అదనంగా, ఎస్ఏఎస్‌సీఐ పాత షరతులను పెద్ద ఎత్తున అమలు చేసే విషయంలో ఎస్ఏఎస్‌సీఐ ముందస్తు షరతులు ప్రతి ఒక్కటీ అమలయ్యేలా సంబంధిత అధికారులతో సీనియర్ అధికారులు సంప్రదింపులు జరపాలని, ఈ ప్రతిపాదనలు రాష్ట్ర పశుగణాభివృద్ధి ప్రణాళిక లక్ష్యాలకు అనుగుణంగా ఉండేటట్లు చూడాలంటూ ఆయన సలహా ఇచ్చారు.


పశు సంవర్ధకం, పాడి పరిశ్రమ విభాగం (డీఏహెచ్‌డీ) కార్యదర్శి శ్రీ నరేశ్ పాల్ గంగ్‌వార్ తన ప్రారంభిక ప్రసంగంలో, చాలావరకు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల పశుసంవర్ధక విభాగాలు కేంద్ర ప్రభుత్వ డీఏహెచ్‌డీ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఒకే విధమైన చర్యలను తీసుకోవడం మొదలుపెట్టాయన్నారు. ఎస్ఏఎస్‌సీఐ పశుగణ రంగ సంస్కరణల లక్ష్యం స్పష్టమైన కార్యనిర్వహణ ప్రణాళికల ద్వారా ప్రోత్సాహక ఆధారిత మూలధన పెట్టుబడులను పెంచడమేనని ఆయన స్పష్టం చేశారు. కార్యాచరణలో జోరును పెంచాలని, సమయానుగుణంగా బడ్జెటును కేటాయింపు కోసం ఆర్థిక విభాగాలతో సమన్వయం నెలకొల్పుకోవాలని, ఆర్థిక సంవత్సరం ఆరంభం నాటి నుంచే నిధులను పశుగణ కార్యకలాపాలకు మాత్రమే వినియోగించేలా చూసుకోవాలనీ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆయన కోరారు. కేంద్ర-రాష్ట్ర సమన్వయం, సకాలంలో వివరాల వెల్లడి, మెరుగైన సేవల్ని అందించడానికి డిజిటల్ ఉపకరణాలను ఉపయోగించడం, వర్క్‌షాప్ కార్యాచరణ సంబంధిత అంశాలపై క్రమం తప్పక పర్యవేక్షణ కొనసాగించడం ముఖ్యమని ఆయన అన్నారు.

సమావేశంలో డీఏహెచ్‌డీ అదనపు కార్యదర్శి వర్షా జోషీ సమగ్ర ప్రెజెంటేషన్ ఇచ్చారు. టీకామందు ఇప్పించడనికీ, కృత్రిమ వీర్యనిక్షేపణానికీ అనుసరించాల్సిన ప్రామాణిక నిర్వహణ ప్రక్రియలు (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్.. ఎస్ఓపీస్)తో పాటు ఇతర సంబంధిత అంశాలపై చర్చోపచర్చలు సాగాయి. వీటికి అదనంగా నేషనల్ డిజిటల్ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్‌డీఎల్ఎమ్)-భారత్ పశుధన్ పోర్టల్‌కు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా పరిష్కరించారు. సమాచారాన్ని నిరంతరాయంగా ఏకీకరించడం, టీకామందు, కృత్రిమ వీర్యనిక్షేపణానికి సంబంధించిన రికార్డులను వాస్తవ సమయ ప్రాతిపదికన అప్‌లోడ్ చేయడానికి వీలు కల్పించడంపై ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ (ఆర్‌జీఎమ్)లో భాగంగా, ప్రతి గ్రామ పంచాయతీలోనూ 'మైత్రి' (మల్టీపర్పస్ ఆర్టిఫిశియల్ ఇన్సెమినేషన్ టెక్నీషియన్స్ ఇన్ రూరల్ ఇండియా.. ఎమ్ఏఐటీఆర్ఐ) కార్యకర్తలను రంగంలోకి దింపాల్సిందిగా రాష్ట్రాలనూ, కేంద్రపాలిత ప్రాంతాలనూ కోరారు. డీఏహెచ్‌డీ ప్రస్తుతం ఆవులు, ఎడ్లకు అదనంగా ఇతర జాతుల్లోనూ కృత్రిమ వీర్యనిక్షేపణ పద్ధతిని విస్తరించనుంది. గొర్రె ల్లో అనువంశికత సంబంధిత మెరుగుదల కోసం ఐవీఎఫ్‌ను ప్రోత్సహించనున్నారు. ఎన్ఎల్ఎమ్-ఈడీపీలో పురోగతి ని సమీక్షించారు. రెండో వాయిదాకు గాను సూచనలను నిర్ధారిత కాలావధి లోపు సమర్పించాలని ఆదేశాలిచ్చారు. లైవ్‌స్టాక్ హెల్త్ అండ్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ (ఎల్‌హెచ్‌డీసీపీ)లో భాగంగా రాష్ట్రాలకూ, కేంద్రపాలిత ప్రాంతాలకూ ఎన్ఏడీసీపీ, ఎంవీయూ, ఏఎస్‌సీఏడీలను దృష్టిలో పెట్టుకొని కార్యాచరణ ప్రణాళికలను త్వరిత గతిన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పశుగణ బీమా, గ్రామీణాభివృద్ధి విభాగాలతో కలిసి దాణా సంబంధిత ప్రణాళిక రూపకల్పన, ఇన్‌ఫ్లుయెంజాను ఎదుర్కొనేందుకు సన్నాహాలు, ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ (ఎఫ్ఎండీ) జాడ ఉండని జోన్ల ఏర్పాటుతో పాటు జిల్లా రోగనిర్ధారణ ప్రయోగశాలల పటిష్ఠీకరణ వంటి అంశాలను కూడా సమావేశంలో సమీక్షించారు.

ప్రశ్న-జవాబుల రూపంలో నిర్వహించిన కార్యక్రమంతో ఈ సమావేశాన్ని ముగించారు. రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ప్రశ్నలకుడీఏహెచ్‌డీ అధికారులు సమాధానాలిచ్చారు. కార్యక్రమంలో పాలుపంచుకున్న వారు సంస్కరణలను, పథకాలను కాలబద్ధ పద్ధతిలో అమలు చేస్తామని, కేంద్ర-రాష్ట్ర సమన్వయాన్ని బలోపేతం చేస్తామని, పశు సంవర్ధకంతో పాటు పశుగణ రంగంలో సేవలను విస్తృతం చేస్తామంటూ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

ఈ వర్క్‌షాపునకు హాజరైన వారిలో అదనపు కార్యదర్శి (ఎల్‌హెచ్) శ్రీ రామ శంకర్ సిన్హాతో పాటు డాక్టర్ నవీన కూడా ఉన్నారు. వీరికి తోడు పశుసంవర్ధక కమిషనరు శ్రీ బి. మహేశ్వరప్ప, సంయుక్త కార్యదర్శి (ఎన్ఎల్ఎమ్) డాక్టర్ ముత్తు కుమారస్వామి. బి, డీఏహెచ్‌డీ గణాంక సలహాదారు శ్రీ జగత్ హజారికాలే కాకుండా, పశు సంవర్ధక విభాగానికి చెందిన అదనపు ముఖ్య కార్యదర్శులు/ప్రధాన కార్యదర్శులు/ కార్యదర్శులు, పశుసంవర్ధకం, పశు చికిత్స సేవల డైరెక్టరేట్‌కు చెందిన డైరెక్టర్లు, అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల కోసం అంబలి కేంద్రం పంపిణీ ప్రారంభం




ఆదిలాబాద్, ఏప్రిల్ 18: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండల కేంద్రంలోని బస్ స్టాప్ వద్ద ఇందిరానగర్ శ్రీ కనక దుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థాన ప్రధాన అర్చకులు దేవార వినోద్ స్వామి ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. రెబ్బన తహాసీల్దార్ సూర్య ప్రకాష్, ఎస్సై వెంకట కృష్ణ అంబలి పంపిణీని ప్రారంభించారు.

గత 8 సంవత్సరాలుగా దేవాల వినోద్ స్వామి నిస్వార్థంగా ప్రజలకు ఎన్నో రకాల సేవలు చేస్తు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రతి ఏటా వేసవిలో మూడు నెలలు అంబలి పంపిణీ చెయ్యడం అభిందనీయమని పేర్కొన్నారు . వివిధ పార్టీలకు చెందిన నాయకులు దేవార వినోద్ స్వామిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెబ్బన ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి'

### - సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నల్గొండ, ఏప్రిల్ 18: పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా నూతనకల్ తాసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. సాదా బైనమా దరఖాస్తులు క్రమబద్ధీకరణ ఫైల్స్ అన్నింటిని పారదర్శకంగా పూర్తి చేయుటకు ప్రతి లబ్ధిదారుని ఫైలు సమగ్రంగా విచారణ చేసి భూ భారతి చట్టం- 2025, తదుపరి వచ్చిన జీవోల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సర్వే, సరిహద్దుల చట్టం, 1923 ప్రకారం రీ సర్వే మండలంలోని తొమ్మిది గ్రామాలలో నిర్వహిస్తున్నందున సీలింగ్ భూమిలో దీర్ఘకాలంగా అనుభవదారుగా ఉండి కొనుగోలు చేసిన రైతులందరికీ పట్టాలు మంజూరీ చేయుటకు ప్రభుత్వ ఆదేశముల ప్రకారం వెంటనే రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు.

శ్రీరామ ఎల్లమ్మ, భర్త నరసయ్య ఎర్రపహాడ్ గ్రామ వాసి 2009లో సర్వే నెంబరు 92లో ఎకరం భూమిని కొనుగోలు చేసి సాదా బైనమా దస్తావేజు క్రమబద్ధీకరణ కోసం 2020లో దరఖాస్తు చేసుకున్నారు. క్రమబద్ధీకరణ ఫైల్ పెండింగ్ లో ఉన్నందున తాసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ని కలువగా వెంటనే ఆమె ఫైల్ ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసేందుకు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యాపేటలో పోలీసుల భారీ బైక్ ర్యాలీ




సూర్యాపేట, ఏప్రిల్ 18 : ప్రజలు, వాహనదారులు రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం భాగస్వామ్యం కావాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ పిలుపునిచ్చారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం సూర్యాపేట పట్టణ కేంద్రంలో పోలీసు సిబ్బంది హెల్మెట్లు ధరించి చేపట్టిన భారీ బైక్ ర్యాలీని ప్రారంభించి ఆయన మాట్లాడారు. సూర్యాపేట జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ బైక్ ర్యాలీ కోసం పోలీసు సిబ్బందికి అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత లోగో కలిగిన హెల్మెట్స్ పంపిణీ చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమై కోర్టు చౌరస్తా, పిఎస్ఆర్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్, ఎంజీ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు నిర్వహించారు.

కొత్త బస్టాండ్ వద్ద పోలీసు సిబ్బంది రోడ్డు భద్రత మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి హెల్మెట్స్ అందజేసిన సెవెన్ స్టార్ సోలార్ ఎంటర్‌ప్రైజెస్ యజమాని మల్లేశ్ ను ఎస్పీ అభినందించి సన్మానిం చారు. ఈ ర్యాలీలో అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్నకుమార్, నరసింహాచారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ఆర్మ్‌డ్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్, జానయ్య, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంతటి వ్యతిరేకత ఎదురైనా మహిళా సాధికారత.. చట్టసభల్లో వారి ప్రాతినిధ్యానికి భరోసా ఇవ్వడంలో మా కృషి ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుంది

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లు-2026, రాజ్యాంగ (131వ) సవరణ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల (సవరణ) బిల్లు-2026లపై సాగిన చర్చకు కేంద్ర హోం-సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా ఇవాళ సమాధానమిచ్చారు.

ఈ చర్చలో సభలోని 56 మంది మహిళా ఎంపీలు సహా మొత్తం 130 మంది సభ్యులు పాల్గొన్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అయితే, ప్రతిపక్ష కూటమి మహిళా రిజర్వేషన్ బిల్లును స్పష్టంగా వ్యతిరేకించిందని, ఇది దాని అమలు విధానంపైన కాకుండా కేవలం మహిళలకు రిజర్వేషన్‌కు మాత్రమే సంబంధించినదని చెప్పారు. అయినప్పటికీ, మన ప్రజాస్వామ్య పునాదిగా రాజ్యాంగ పరిషత్ నిర్దేశించిన "ఒక వ్యక్తి-ఒక ఓటు -ఒక విలువ" సూత్రాన్ని ఆచరించడమే తమ లక్ష్యమన్నారు.

నియోజకవర్గ హద్దుల పునర్విభజనకు (డీలిమిటేషన్) రాజ్యాంగం ఎప్పటికప్పుడు వీలు కల్పిస్తుందని మంత్రి గుర్తుచేశారు. ఈ ప్రక్రియతోనే షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి సీట్ల సంఖ్య పెరుగుతుందని పేర్కొన్నారు. దీన్ని వ్యతిరేకించడమంటే ఎస్సీ, ఎస్టీలకు సీట్ల పెంపును అడ్డుకుంటున్నట్టేనని వ్యాఖ్యానించారు. సమతుల, సమ్మిళిత, ఆచరణాత్మకమైన ప్రజాస్వామ్య వ్యవస్థ రూపకల్పనపై రాజ్యాంగం నిర్దేశించిన బాధ్యతను శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇప్పుడు నిర్వర్తిస్తున్నదని తెలిపారు. సమాఖ్య సమతౌల్య పరిరక్షణ, జనాభా నిష్పత్తితో లోక్‌సభలో ప్రాతినిధ్యం కల్పన, రాష్ట్రాల అధికారాల్లో సమతౌల్య సాధన కూడా డీలిమిటేషన్ ప్రక్రియతో ముడిపడి ఉంటాయని శ్రీ అమిత్ షా అన్నారు. తాజా భౌగోళిక స్థితిగతులు, పాలనపరమైన మార్పులు, పట్టణీకరణ, రహదారులు-రైల్వేలతో మెరుగైన అనుసంధానం, కొత్త జిల్లాల ఏర్పాటు వంటి పలు అంశాలు పునర్విభజన ప్రక్రియలో అంతర్భాగంగా ఉంటాయన్నారు. రాజ్యాంగ నిబంధనలు 81, 82, 170 ద్వారా వీటన్నిటినీ అమలు చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఈ దిశగానే శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం రాజ్యాంగ సవరణను ప్రతిపాదించిందని తీసుకువచ్చిందని పేర్కొన్నారు. తదనుగుణంగా మహిళా సాధికారతకు ప్రోత్సాహం, సమాన ప్రాతినిధ్య కల్పన, సమతుల సమాఖ్యకు రూపకల్పన వంటి బాధ్యతలను నెరవేర్చడమే ఈ బిల్లుల ప్రధానోద్దేశమని వివరించారు.

జనగణన-2026 అనంతరం చేపట్టే డీలిమిటేషన్ ప్రక్రియలో మహిళా రిజర్వేషన్ కల్పనను 'నారీ శక్తి వందన్ చట్టం' నిర్దేశిస్తున్నదని కేంద్ర హోం మంత్రి గుర్తు చేశారు. నేటి ప్రతిపక్షం 1971లో అధికారంలో ఉన్నపుడు ఈ ప్రక్రియను పాతికేళ్ల పాటు నిలిపివేసిందని, అందుకే ఈ అంశాన్ని ప్రస్తావించాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఆనాటినుంచీ సీట్ల సంఖ్య స్తంభించిపోవడంతో ప్రస్తుతం 127 నియోజవర్గాల్లో 20 లక్షల మంది కిపైగా ఓటర్లున్నారని తెలిపారు. దీనివల్ల "ఒక వ్యక్తి-ఒక ఓటు-ఒక విలువ" సూత్రం ఉల్లంఘనకు గురవుతోందని చెప్పారు.

వాస్తవానికి 1972లో నాటి ప్రధానమంత్రి తొలుత డీలిమిటేషన్ బిల్లు ద్వారా లోక్‌సభలో సీట్ల సంఖ్యను 525 నుంచి 545 కు పెంచి, ఆ తర్వాత స్తంభింపజేశారని శ్రీ అమిత్ షా అన్నారు. అటుపైన 1976లో ఎమర్జెన్సీ విధించినపుడు అధికారాన్ని కాపాడుకోవడం కోసం డీలిమిటేషన్‌ను నిలిపివేస్తూ 42వ రాజ్యాంగ సవరణ తెచ్చారని గుర్తుచేశారు. ఆనాడు దేశ ప్రజలకు నియోజకవర్గ పునర్విభజన ప్రయోజనం దక్కకుండా చేసిన నేటి ప్రతిపక్ష పార్టీ ఇప్పుడు కూడా అదే వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నదని ఆరోపించారు. అనంతరం 2001లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా 2026 దాకా సీట్ల సంఖ్యను స్తంభింపజేసినట్లు తెలిపారు. ఈ విధంగా 1976 నుంచి 2026 దాకా- 50 ఏళ్లపాటు దేశ ప్రజలకు జనాభా నిష్పత్తిలో ప్రాతినిధ్యం దక్కకుండా పోయిందన్నారు. అయితే, ఇప్పుడు పునర్విభజన చేపట్టినా, ప్రతి నియోజకవర్గంలో డీలిమి టేషన్ కమిషన్ నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ 2029కి ముందు పూర్తికాదని ఆయన పేర్కొన్నారు.

దేశ జనాభా 1976లో 54.79 కోట్లు కాగా, నేడు 140 కోట్లకు చేరిందని కేంద్ర హోం మంత్రి-సహకార శాఖల మంత్రి తెలిపారు. సభలో సభ్యుల సంఖ్య పెరిగే కొద్దీ, పనిదినాల సంఖ్యను కూడా పెంచడం ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు. జనాభా నిష్పత్తిలో సీట్ల నిర్ణయం వాటి సంఖ్యకు భంగం వాటిల్లకుండా ప్రతి రాష్ట్రంలోనూ సీట్ల సంఖ్యను 50 శాతం వంతున ప్రభుత్వం పెంచుతుందని పేర్కొన్నారు. జనగణనను సకాలంలో నిర్వహించకపోవడంపై కొందరు సభ్యులు ప్రశ్నించారని గుర్తుచేశారు. వాస్తవానికి 2021లో జనగణన చేపట్టాల్సి ఉండగా, ఈ శతాబ్దపు అతిపెద్ద మహమ్మారి కోవిడ్-19 వల్ల అది సాధ్యం కాలేదని శ్రీ అమిత్ షా వివరించారు. మహమ్మారి తగ్గుముఖం పట్టినా దాని దుష్ప్రభావం నుంచి దేశం కోలుకోవడానికి చాలా సమయం పట్టిందని తెలిపారు. అటుపైన 2024లో జనగణన ప్రక్రియ చేపట్టినపుడు కొన్ని పార్టీలు కులగణనను కూడా చేర్చాలని న్యాయమైన డిమాండ్‌ను లేవనెత్తాయని గుర్తుచేశారు. దీంతో సంబంధిత వర్గాలన్నింటితో చర్చించి, కులగణనను చేరుస్తూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుత జనగణనలో కులాలవారీ గణన కూడా అంతర్భాగంగా ఉంటుందని ఆయన చెప్పారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ అధికారంలో ఉండగా నిర్వహించిన గత జనగణనలో కులాలవారీ లేదా మతం ప్రస్తావన ఎన్నడూ లేదన్నారు. అయితే, 2026 జనగణనలో కులగణనతో చేర్చాలని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నిర్ణయించారని తెలిపారు.

ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పటి నుంచీ ప్రతిపక్షాలు ప్రజల్లో వదంతులు ప్రచారం చేయడం ప్రారంభించాయని శ్రీ అమిత్ షా ఆరోపించారు. కులగణనను ఆలస్యం చేయడానికి ప్రభుత్వం ఈ రాజ్యాంగ సవరణ తెచ్చిందన్నది ఈ వదంతులలో మొదటిదని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం అన్నది మరో అపోహగా పేర్కొంటూ, ఉత్తరాది రాష్ట్రాలకు ఈ సభపై ఎంత హక్కు ఉందో, దక్షిణాదికీ అంతే హక్కు ఉందని పునరుద్ఘాటించారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్, బీహార్‌లకు ఈ సభపై ఎంత హక్కు ఉందో, లక్షద్వీప్‌కూ అంతే హక్కు ఉంటుందన్నారు. కానీ, ప్రతిపక్షాలు ఉత్తర-దక్షిణ భారత ప్రాంతాలనే వాదన తెచ్చి దేశాన్ని నిలువునా చీల్చే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. అటువంటి విభజనలకు అతీతంగా వ్యవహరించాలని ప్రతిపక్షాలకు ఆయన సూచించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వారే ఇప్పుడు ఉత్తర-దక్షిణ విభజన సృష్టికి యత్నిస్తున్నారని, దాన్ని ఎంతమాత్రం అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంటులో ప్రమాణం చేసే ప్రతి సభ్యుడు దేశ ఐక్యత, సమగ్రతను కాపాడతామని, యావద్దేశ సంక్షేమం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేస్తారని వివరించారు. తమ నియోజకవర్గం, రాష్ట్రం, మతం లేదా కులం పేరుతో ఏ ఒక్క సభ్యుడూ ప్రమాణం చేయరని తెలిపారు. లేనిపోని వదంతులతో దేశంలో విభజన తెచ్చేవారు ఎవరైనా వారికి అధికారం దక్కడం అసాధ్యమని కేంద్ర హోం మంత్రి అన్నారు.

డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు, రాజ్యాంగ సంస్కరణలతో దక్షిణాది రాష్ట్రాలు ప్రాతినిధ్యం పరంగా నష్టపోతాయన్న ప్రచారం అవాస్తవమని కేంద్ర హోం-సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా అన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఇప్పుడు మొత్తం 129 లోక్‌సభ సీట్లు ఉండగా, మొత్తం 543లో ఇవి 23.76 శాతంగా ఉన్నాయని తెలిపారు. ఈ సీట్లను 50 శాతం పెంచి, ఐదు రాష్ట్రాలకు కేటాయిస్తే, అవి 129 నుంచి 195కు పెరుగుతాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ తర్వాత మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్య 816కు పెరిగినా, దక్షిణాది రాష్ట్రాల సీట్ల వాటా స్వల్పంగా పెరిగి 23.87 శాతానికి చేరుతుందన్నారు.

మరోవైపు ముస్లిం మహిళలకూ ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలనే మరో వదంతిని కొందరు సభ్యులు వ్యాప్తి చేశారని కేంద్ర హోం మంత్రి అన్నారు. కానీ, భారత రాజ్యాంగంతోపాటు ప్రభుత్వం, తమ పార్టీ విధానం సుస్పష్టంగా ఉన్నాయని, మతం ప్రాతిపదికన రిజర్వేషన్‌ను రాజ్యాంగం అనుమతించబోదని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్ జన్మతః లభిస్తుంది తప్ప మరే ఇతర మార్గంలోనూ దాన్ని పొందలేమన్నారు. మతం పేరిట రిజర్వేషన్ ఇచ్చేందుకు రాజ్యాంగంలోని ఏ నిబంధనా నిర్దేశించదని గుర్తుచేశారు. ప్రతిపక్ష కూటమి నాయకులు తమ బుజ్జగింపు రాజకీయాల కోసమే ఒకవైపు రాజ్యాంగం గురించి మాట్లాడుతూ, మరోవైపు ముస్లిం రిజర్వేషన్ల కోసం డిమాండ్లు లేవనెత్తుతున్నారని ఆయన అన్నారు. మతం ప్రాతిపదికన రిజర్వేషన్ ఎప్పటికీ అసాధ్యమేనని స్పష్టం చేశారు.

మన దేశంలో ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ)కు అతిపెద్ద వ్యతిరేక పార్టీ ఏదైనా ఉందంటే అది ప్రధాన ప్రతిపక్షమేనని శ్రీ అమిత్ షా అన్నారు. అందుకే, 1957లో ఓబీసీలకు రిజర్వేషన్లపై కాకా కాలేల్కర్ కమిషన్ సిఫారసు చేసినా, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నివేదికను తొక్కిపెట్టిందని ఆరోపించారు. అదేవిధంగా మండల్ కమిషన్ నివేదిక ఇచ్చినపుడు కూడా దాన్ని పక్కన పెట్టిందని ఆరోపించారు. అటుపైన 1990లో వి.పి.సింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తే, అప్పటి ప్రతిపక్ష పార్టీలో అత్యంత సీనియర్ నాయకుడు ఆ కమిషన్‌ను వ్యతిరేకిస్తూ తన జీవితంలోనే అత్యంత సుదీర్ఘ ప్రసంగం చేశారని గుర్తుచేశారు. ఇక నేటి ప్రతిపక్షం 1951, 1971లలో కుల ప్రాతిపదికన జనాభా లెక్కలను వ్యతిరేకించిందని ఆయన చెప్పారు.

ఎన్నికలలో గెలుపు మాత్రమే ప్రతిపక్షానికి అత్యంత ప్రధానం కాగా, తమ ప్రభుత్వానికి మాత్రం ప్రజలే ప్రథమమని శ్రీ అమిత్ షా అభివర్ణించారు. దేశ ప్రజలకు ప్రాతినిధ్యం, భాగస్వామ్యం కల్పించడం అత్యంత ప్రాధాన్యంగల అంశమని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం అమలు చేయాలంటే జవాబుదారీతనం, పారదర్శకత, సమాన అవకాశాలు, న్యాయ పరిరక్షణ అత్యావశ్యకాలని స్పష్టం చేశారు. ప్రతిపక్షం నాలుక చివరినుంచి ఆందోళన ప్రకటించడంలోని వాస్తవం ప్రజలకు బాగా తెలుసునని, దేశంలోని మహిళల హక్కులను ఇవాళ ప్రతిపక్ష పార్టీ నిలువునా హరించిందనే వాస్తవాన్ని ప్రజానీకం కూడా తెలుసుకుంటారని ఆయన వ్యాఖ్యానించారు.

పూర్వ ప్రధానమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు నేతృత్వంలోని ప్రభుత్వం 72వ, 73వ రాజ్యాంగ సవరణల ద్వారా 1992లోనే పంచాయతీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ప్రశంసనీయమన్నారు. అటుపైన 1996లో శ్రీ హెచ్.డి.దేవెగౌడ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక 1996 సెప్టెంబరులో 81వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెడితే కొన్ని పార్టీలు వ్యతిరేకించాయని గుర్తుచేశారు. దీంతో ఆ బిల్లుపై పరిశీలన కోసం గీతా ముఖర్జీ కమిటీని ఏర్పాటు చేయగా, అది నివేదికను సమర్పించేలోగా 11వ లోక్‌సభ రద్దవడంతో బిల్లుకు కాలం చెల్లిందని తెలిపారు. మరోసారి 1998లో 84వ రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకొస్తే అవే పార్టీలు దాన్ని కూడా వ్యతిరేకించాయని గుర్తుచేశారు. సభలో బిల్లును ప్రవేశపెట్టే పరిస్థితులు లేకపోగా, 12వ లోక్‌సభ కూడా రద్దవడంతో దానికీ కాలం చెల్లిందని అన్నారు. అనంతరం 1999-2003 మధ్య 85వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టినా అదే పార్టీల నుంచి మళ్లీ వ్యతిరేకత రావడంతో అది వీగిపోయిందని శ్రీ అమిత్ షా తెలిపారు.

తదనంతరం 2008 నుంచి 2014 మధ్య ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం 108వ రాజ్యాంగ సవరణ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టగా అది ఆమోదం పొందినప్పటికీ, లోక్‌సభకు మాత్రం చేరలేదని గుర్తుచేశారు. అయితే, ఆనాడు తమ పార్టీ దాన్ని వ్యతిరేకించలేదని, ప్రభుత్వానికి మద్దతిచ్చే పార్టీలు కూడా వ్యతిరేకించాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార కూటమిలోని ఇతర పార్టీలు ఆ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టకుండా అడ్డుకున్నాయన్నది దీన్నిబట్టి స్పష్టమవుతోంది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2024లో ఎన్నికలు వస్తాయని తెలిసి కూడా 2023లో ఎలాంటి జంకూ లేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లును తెచ్చారని శ్రీ అమిత్ షా గుర్తుచేశారు. అప్పట్లో ఎలాంటి రాజకీయ ఎత్తుగడలు వేసినా దాన్ని నిరోధించే అవకాశం ప్రతిపక్షాలకు లేకుండాపోయిందని తెలిపారు. ఆ మేరకు కొత్త పార్లమెంట్ సౌధం ప్రారంభోత్సవం చేసిన నాడే, నారీ శక్తి వందన చట్టం ఏకగ్రీవంగా ఆమోదం పొందిన తొలి బిల్లుగా చరిత్రకెక్కిందని వివరించారు. అనంతరం దీనికి రాజ్యసభలోనూ ఆమోదం లభించిందని తెలిపారు. అయితే, దీని అమలును ఇప్పుడు ప్రతిపక్షాలు మరోసారి వ్యతిరేకించాయని, దేశంలోని మహిళలు ఎన్నటికీ దీన్ని క్షమించజాలరని ఆయన వ్యాఖ్యానించారు. ఆ మేరకు ఏ ఎన్నికల్లోనైనా ప్రతిపక్ష పార్టీలు మహిళల ఆగ్రహాన్ని ఎదుర్కొనక తప్పదని ఆయన స్పష్టం చేశారు.

అసలు ఇప్పుడు మార్పు చేయాల్సిన అవసరమేమిటని కొందరు అడుగుతున్నారని కేంద్ర హోం మంత్రి అన్నారు. తొలి లోక్‌సభలో 22 మంది, 6వ లోక్‌సభలో 19 మంది, 8వ లోక్‌సభలో 44 మంది, 14వ లోక్‌సభలో 51 మంది, 17వ లోక్‌సభలో రికార్డు స్థాయిలో 78 మంది, 18వ లోక్‌సభకు 75 మంది మహిళలు ఎన్నికయ్యారని పేర్కొంటూ, దేశ రాజకీయాల్లో భాగస్వామ్యంపై మహిళల్లో పెరుగుతున్న ఉత్సాహాన్ని ఈ గణాంకాలు ప్రతిబింబిస్తున్నాయని ఆయన అన్నారు.

మహిళా రిజర్వేషన్లను సాకారం చేయడంలో "మహిళల సారథ్యంలో ప్రగతి" సూత్రం స్ఫూర్తిని ప్రభుత్వం అక్షరాలా పాటించిందని శ్రీ అమిత్ షా అన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తొలి మంత్రిమండలిలో 10 మంది మహిళలు ఉండేవారని ఆయన గుర్తుచేశారు. వీరిలో సుష్మా స్వరాజ్ ఢిల్లీకి, శ్రీమతి ఉమా భారతి మధ్యప్రదేశ్‌కు, శ్రీమతి వసుంధర రాజే రాజస్థాన్‌కు (తొలి నారి) ముఖ్యమంత్రులయ్యారని గుర్తుచేశారు. ఇక ఆనందీబెన్ పటేల్ గుజరాత్ తొలి మహిళా ముఖ్యమంత్రిగా పనిచేశారని, గత 70 ఏళ్లలో ప్రధాన ప్రతిపక్షం ఈ రాష్ట్రాలకు ఎన్నడూ మహిళా ముఖ్యమంత్రిని ఇవ్వలేదని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం శ్రీమతి ద్రౌపది ముర్మును దేశానికి తొలి గిరిజన మహిళా రాష్ట్రపతిని చేసిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో మూడు దశాబ్దాలుగా తిరస్కరణకు గురైన బిల్లును ప్రభుత్వం ఇప్పుడు ముందుకు తెస్తే, గతంలో అడ్డుకున్న పార్టీయే ఈసారి కూడా నిరోధించడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు.


# జీవ పరిణామ సిద్ధాంత కర్త డార్విన్

డార్విన్ పేరును తలుచుకుంటే ఎవరికైనా వెనువెంటనే గుర్తుకు వచ్చేది పరిణామ సిద్ధాంతం. భూమిపై జీవజాలము ఏ విధంగా పరిణామక్రమం చెందినది అనే విషయముపై పరిశోధనలు చేసి, జీవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు ఆయన. ప్రకృతిలో జీవజాతులు వేటికవే ఏక కాలంలో రూపొందినట్లు ఎంతో కాలం నుండి నమ్ముతూ వస్తున్న ప్రజానీకానికి - అదంతా వాస్తవం కాదని ఒక మాతృక నుంచి సకల జీవరాశులు క్రమానుగతంగా పరిణామం చెందుతూ ఏర్పడతాయని, ఈ చర్య అనంతంగా కొనసాగుతూ ఉంటుందని మొట్ట మొదటి సారిగా వివరించినవాడు చార్లెస్ డార్విన్ మాత్రమే. వానరుని నుంచి నరవానరుడు, నరవానరుని నుంచి నరుడు పరిణామ పరంగా ఉద్భవించాడని తెలిపి సంచలనం రేపిన ప్రకృతి శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. చార్లెస్ రాబర్ట్ డార్విన్ (ఫిబ్రవరి 12, 1809 ? ఏప్రిల్ 19, 1882) ఇంగ్లాండుకు చెందిన ప్రకృతివాది.

డార్విన్ 1809 ఫిబ్రవరి 12న ఇంగ్లండులోని ష్రూస్‌బరీలో జన్మించాడు. వైద్యుడైన తండ్రి అన్ని నదుపాయాలూ నమకూర్చినా చదువులో రాణించలేదు. ఆయనను మంద బుద్ధిగా ఉపాధ్యాయులు భావించేవారు. ఆయన చిన్ననాటి నుండి కీటకాలను, ఖనిజాలను సేకరిస్తూ రసాయనిక శాస్త్రంలో పరిశోధనలు చేస్తూ ఉండేవాడు. 16 యేండ్ల వయస్సులో వైద్య విద్యను చదవటం కోసం ఆయనను ఎడిన్ బర్గ్ విశ్వ విద్యాలయంలో చేర్పించారు. కాని మత్తు మందులు లేకుండా చేస్తున్న ఆపరేషన్లను చూచి, ఆ చిత్రహింసకు ఆయన కలత చెంది వైద్య విద్యపై మనసు పెట్టి చదవలేక పోయాడు. ఏదో ఒక డిగ్రీ సంపాదించాలనే తండ్రి కోరికపై కేంబ్రిడ్జ్‌లో తత్త్వశాస్త్ర అధ్య అధ్యయనంలో చేరినా అక్కడా అదే పరిస్థితి. అక్కడి ప్రొఫెసర్ ఓసారి అతడికి 'బీగల్' అనే ఓ నౌక కెప్టెన్ కు పరిచయం చేశాడు. వివిధ దేశాల్లో, దీవుల్లో ఉండే జీవుల పరిశీలనకు అవకాశం ఉంటుందనే ఆలోచనతో డార్విన్ తన తండ్రి వద్దంటున్నా వినకుండా ఆ ఓడ ఎక్కేశాడు. ఆ నౌకాయానంలో డార్విన్ అనేక ప్రాంతాల్లో మొక్కలు, రాళ్లు, శిలాజాలు, కీటకాలు, జంతువులను పరిశీలించి చాలా నమూనాలను సేకరించి ఇంటికి పంపుతూ వచ్చాడు. ఆ పరిశీలనల ఆధారంగానే జీవజాతుల పరిణామ క్రమంపై పుస్తకం రాశాడు. 150 సంవత్సరాల క్రితం రాసిన ఈ గ్రంథం ఇప్పటికీ ప్రామాణికంగా నిలిచి ఉంది. జీవుల్ని ఏదో అతీత శక్తి ఏకకాలంలో సృష్టించ.లేదని, అవి వివిధ దశల్లో స్వాభావిక ఎంపిక ద్వారా పరిణామం చెందాయని డార్విన్ సిద్ధాంతం చెబుతుంది. ఇది ఇప్పటి మైక్రో బయాలజీ, జెనిటిక్స్, మాలిక్యులర్ బయాలజీలను సంఘటిత పరచడంలోనూ, డీఎన్ఏ పరీక్షల్లోనూ ప్రముఖ పాత్ర వహిస్తోంది.

చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం భూమి మీది జీవుల పరిణామ క్రమాన్ని తెలియజేస్తుంది. ఆధునిక జీవ శాస్త్రంలో "డార్వినిజం" చాలా మార్పు తెచ్చింది. మూఢ నమ్మకాలను విభేదించడంలో కూడా డార్వినిజం కీలక పాత్ర పోషించింది. మనిషి ఒక రకమైన కోతి జాతి నుంచి పరిణామం చెందుకుంటూ వచ్చాడని, మనిషిని దేవుడు సృష్టించలేదన్న సిద్ధాంతాన్ని తెర మీదకు తెచ్చింది. ఇప్పుడు కూడా సృష్టివాదం పేరుతో డార్వినిజాన్ని వ్యతిరేకించే వాళ్ళు ఉన్నారు. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం మార్క్సిస్ట్ చారిత్రక భౌతికవాద రచనలకి కూడా ఊపిరి పోసింది. మలేషియా నుంచి రసెల్ వాలేస్

**ఏప్రిల్ 19.. చార్లెస్ డార్విన్ వర్ధంతి**




(1823- 1913) అనే వ్యక్తి పంపిన సిద్ధాంత వ్యాసం డార్విన్ వ్యాసం ఒకే విధంగా ఉన్నాయి. డార్విన్ 1844లో తన రచనను, వాలేస్ పంపిన వ్యాసాన్ని లియన్ సొసైటీ జర్నల్‌కు అందచేశాడు. 1858 జూలై 15న శాస్త్రవేత్తల సమావేశం జరిగింది. ఇరువురి వ్యాసాలు పరిశీలించారు. 1844లో డార్విన్ మొదలు పెట్టగా, వాలేస్ 1858లో రాశాడు. కనుక డార్విన్ ముందు రాసినట్టు నిర్ధారించారు.

ప్రస్తుతం ప్రపంచంలో కనబడుతున్న రకరకాల ప్రాణులు మొదటి నుంచీ లేవనేది ఈ సిద్ధాంతం యొక్క ప్రధానమైన వాదన. కుక్కలూ, నక్కలూ, తోడేళ్ళూ ఒక జాతివనీ, పిల్లులూ, చిరత పులులూ, పెద్ద పులులూ, సింహాలూ మరొక జాతికి చెందినవనీ, గుర్రాలూ, గాడిదలూ, జీబ్రాలూ ఒకలాంటివే. గతంలో వీటికి తలొక "పూర్వీకుడూ" ఉండి ఉండాలి. ఇంకా వెనక్కెళితే ఈ "ఆదిమ" శునకానికీ, మార్జాలానికీ, అశ్వానికీ జన్మనిచ్చిన మరేదో మృగం ఉండి ఉంటుంది. ఇంకా ప్రాచీన యుగంలో ఈ క్షీరదాలకీ, తక్కిన చేపలూ, తాబేళ్ళూ, జలచరాలూ, పక్షులూ అన్నిటి ఆవిర్భావానికీ దారితీసిన ప్రాణి ఏదో ఉండే ఉంటుంది. వీటిలో కొన్ని శాకాహారులుగా, మరికొన్ని మాంసాహారులుగా రూపొందడానికి భౌతిక ప్రేరణలూ, పర్యావరణ పరిస్థితులే కారణాలు అయి ఉంటాయి. ఇన్నిరకాల ప్రాణులు "వాటంతట అవే" ఎలా ఉద్భవిస్తాయని వీరి వాదన సాగిపోతుంది. ఉదాహరణకు ఆఫ్రికాలో పుట్టుకొచ్చిన మానవ జాతి క్రమంగా ఉత్తర దిశగానూ, తక్కిన ప్రాంతాలకీ విస్తరించిందని శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. ఉష్ణోగ్రత దృష్ట్యా తొలి మానవులు నల్లని రంగులో ఉండి ఉంటారని అనుకోవచ్చు. ఉత్తరాన ఎండపొడ తక్కువగా పడే ప్రాంతాలకు వెళ్ళినవారి చర్మం తెల్లగా మారక తప్పలేదు. పూర్తిగా నల్లరంగులో ఉన్న ఒక మానవ సమూహం తెల్లగా మారి పోవడానికి 20 వేల సంవత్సరాలు సరిపోతాయని అంచనా. తక్కిన జంతువుల సంగతి ఎలా ఉన్నా, ఒక్క మనిషి జాతినే తీసుకుంటే, చర్మం రంగూ, ముఖ కవళికలూ అన్నీ మెల్ల మెల్లగా మారడానికి జీవపరిణామ ప్రక్రియలే కారణమని రుజువు అవుతోంది. సరిగ్గా ఆ సమయంలోనేఆల్ఫ్రెడ్ రస్సెల్ వాలెస్ అనే మరో శాస్త్రవేత్త కూడా డార్విన్ చెప్పిన సిద్ధాంతాన్నే వెలువరించాడు. డార్విన్ కు ఉత్తరం కూడా రాసాడు. 1858 లో వీరిద్దరూ సంయుక్తంగా ఒక పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. కూడా! 1859 లో ప్రపంచ ప్రసిద్ధి పొందిన "ది ఆరిజన్ ఆఫ్ స్పీసిస్ ఆఫ్ నేచురల్ సెలక్షన్" పుస్తకాన్ని చార్లెస్ డార్విన్ వెలువరించాడు. ఈ పుస్తకం విడుదలైన రోజునె అన్ని ప్రతులూ అమ్ముడు పోయి సరికొత్త రికార్డును సృష్టించింది.

పరిణామ సిద్ధాంతం జీవజాతుల మధ్య సంఘర్షణ ఉంటుంది. సజాతి సంఘర్షణ, విజాతి సంఘర్షణ, ప్రకృతిలో సంఘర్షణ. ఈ సంఘర్షణలో నెగ్గినవే ప్రకృతి ఎన్నిక చేసిన సార్థకమ జీవులు. ఇవే మనుగడను సాగిస్తాయి. ఈ జీవులలోని వైవిద్యాలే తరాలు మారుతూ పోగా కొత్త జాతుల ఉత్పన్నానికి మూలాధారాలు అవుతాయి. ఇది సంక్షిప్తంగా డార్విన్ పరిణామ వాదం. అయితే సృష్టి సిద్ధాంత వాదులు ఈయన వాదనను సమర్థించరు. అయితే బైబిల్ లో చెప్పినట్లు ఏడు రోజుల లోనే సమస్త సృష్టి, సకల జీవ జలాలు రూపొందించ బడినాయని చెబితే మాత్రం నమ్మడం కష్టం.

చార్లెస్ డార్విన్ స్వంత దేశమైన బ్రిటన్ లో డార్వినిజం ఎన్నో ప్రశంశలు అందుకుంది. డార్వినిజం ప్రపంచంలో ఎంతో మంది భౌతిక శాస్త్రవేత్తలని, జీవ శాస్త్రవేత్తలని ప్రభావితం చేసి అధునిక భౌతిక శాస్త్ర విజ్ఞానాన్ని ఎన్నో మలుపులు తిప్పింది.

అయితే కొన్ని క్రైస్తవ, ఇస్లామిక్ దేశాలలో డార్వినిజం చాలా వివాదాస్పద మయ్యింది. సృష్టి వాదాన్ని వ్యతిరేకించడం దైవ ద్రోహం అని మతవాదుల వాదన. కొన్ని ఇస్లామిక్ దేశాలలో ఈ సిద్ధాంతాన్ని నిషేదించారు. ఈ సిద్ధాంతం తప్పని, జీవ పరిణామక్రమం జరగలేదని వాదించే వారు కూడా ఉన్నారు.

ఈయన 74 యేండ్ల వయస్సులో మృతి చెందాడు. సర్ ఐజాక్ న్యూటన్ సమాధి దగ్గరే ఆయన కూడా సమాధి చేయ బడింది. డార్విన్ లేకపోయినా ఆయన ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతం ఎప్పటికీ నిలిచే ఉంటుంది.



-రామ కిష్టయ్య సంగన భట్ల,
9440595494

## దళిత రత్న అవార్డు అందుకున్న నీరటి శ్రీనివాస్‌కు ఘన సన్మానం



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18:(నేటినిజం ప్రతినిధి): హైదరాబాద్ రవీంద్రభారతి లో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవం-2026 సందర్భంగా దళిత, బహుజన మరియు ప్రజా ఉద్యమాలలో గత 16 సంవత్సరాలుగా సేవలు అందించినందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా దళిత నాయకుడు నీరటి శ్రీనివాస్‌కు దళిత రత్న అవార్డు ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కో కన్వీనర్ డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వేములవాడలో అంబేద్కర్ జేఏసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నీరటి శ్రీనివాస్‌కు ఘన సన్మానం నిర్వహించారు. దళిత, బహుజన ఉద్యమాలకు ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జాక్ నాయకులు, కౌన్సిలర్లు సిరిగిరి శ్రీకాంత్, మూడపల్లి నాగరాజు, నాయకులు మేట్ల దేవానంద్, చేర్ల రమేష్, గుడిసె మనోజ్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ కో కన్వీనర్లు కిషోర్ మూలే, జింక శ్రీధర్, చందుర్తి మండల అధ్యక్షులు హోసినిపర్తి ఏసు కుమార్, చేర్ల సుధీర్, నిరటి కిరణ్ కుమార్, అడ్వకేట్ గుడిసె అరుణ్, పాస్టర్ రవి కుమార్, మన్నె నాగేష్, భరత్ తదితరులు పాల్గొని నీరటి శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు.

## విద్యార్థులకు 'ఆరైవ్ అలైవ్'పై అవగాహన




రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని పీఎం శ్రీ, జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్‌లో శనివారం 'ఆరైవ్ అలైవ్' కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వేములవాడ బస్ డిపో మేనేజర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిని 8వ తరగతి విద్యార్థిని మనోహరిక, ద్వితీయ బహుమతిని 9వ తరగతి విద్యార్థిని ఆర్. శ్రీజ, తృతీయ బహుమతిని ఏం. రుచిత్ గెలుచుకున్నారు. మొత్తం 100 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. జీవితం చాలా విలువైనదని, దేవుడిచ్చిన వరమైన ఈ జీవితాన్ని సార్థకం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూక్యా బన్నజి, ఉపాధ్యాయులు బి కృష్ణ, సిహెచ్. యాదగిరి, ఎం హరికృష్ణ, పి సత్యనారాయణ, జె. రవీంద్రరావు, టి మాధవి, కె రాధిక, టి సరిత, టి బాబురాజు, కె. సుచరిత, ఏ సునీత, సిహెచ్. అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

## నంది కమాన్ వద్ద బీజేపీ నిరసన- ఇండియా కూటమి దిష్టిబొమ్మ దహనం



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ వద్ద శుక్రవారం బీజేపీ నాయకులు నిరసన చేపట్టారు. మహిళా బిల్లుకు వ్యతిరేకంగా స్పందించిన ఇండియా కూటమిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహిళల సాధికారతకు దోహదపడే బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరించడం సరైంది కాదని వారు విమర్శించారు. మహిళా బిల్లుకు మద్దతుగా నినాదాలు చేస్తూ, దానికి వ్యతిరేకంగా ఉన్న పార్టీలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మహిళల హక్కుల పరిరక్షణకు ఈ బిల్లు కీలకమని పేర్కొన్నారు.

## రోడ్ సేఫ్టీ పోటీల విజేతలకు జిల్లా కలెక్టర్ ప్రశంసలు

### -సర్టిఫికెట్లు అందించి అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18:(నేటినిజం ప్రతినిధి):, జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా భాగంగా వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆద్వర్యంలో ఈ ఏడాది జనవరి 1 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు చేయించారు. అలాగే జిల్లాలోని వలు విద్యాసంస్థల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై వ్యాస రచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా, వలువురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై కుటుంబ సభ్యులకు, సమీప ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, వివిధ పాఠశాలల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సదస్సుకు హైదరాబాదు బయలుదేరిన ఉద్యమకారులు

### - సిరిసిల్ల నుంచి 60 మంది కళాకారుల ప్రయాణం



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులు శనివారం ఉదయం హైదరాబాదుకు బయలుదేరారు. తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి సదస్సుకు హాజరుకానున్నారు. ఉదయం 8.30 గంటలకు జిల్లా కేంద్రం నుంచి బయలుదేరిన ఈ బృందంలో సుమారు 60 మంది కళాకారులు పాల్గొన్నారు. రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి, జిల్లా అధ్యక్షుడు బొజ్జ కనకయ్య, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బొడ్డు రాములు, జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షుడు వారాల దేవయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్లు, జిల్లా కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, మొగులోజి లక్ష్మీరాజం, దొంగరి లక్ష్మీరాజం, బొడ్డు నారాయణ, శంకర్, పుల్కం లచ్చన్న, దుమ్మా లక్ష్మీరాజం, ఎర్ర రవి రాజా, మామిండ్ల సత్తయ్య, మెరుపుల గంగాధర్, బిల్లా వెంకట్, నర్సయ్య, భావనపల్లి లక్ష్మీనారాయణ, నల్లగొండ శ్రీనివాస్, మునిగంటి లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు. సదస్సులో ఉద్యమ కళాకారుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు.

## అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

### - పతకాలు సాధించి సత్తా చాటిన చిన్నారులు




రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18:(నేటినిజం ప్రతినిధి): కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు.

యూనిఫైడ్ కౌన్సిల్ నిర్వహించిన ఈ పోటీలో పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రశంసాపత్రాలు, పతకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే గణిత శాస్త్రంపై పట్టు సాధించాలని సూచించారు. గణితం అన్ని పోటీ పరీక్షల్లో కీలకమైందని, దానిపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

ఒలింపియాడ్‌లో జతిన్ సిద్ధార్థ (4వ తరగతి), డి. సింధశ్రీ (6వ తరగతి), క్రిషిక్ ప్రిన్స్ (7వ తరగతి), నడిపెల్లి సహర్ష్ (9వ తరగతి), శివ స్మరణ్ రెడ్డి (9వ తరగతి) ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. విజేతలను పుష్పగుచ్ఛాలతో అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం వ్యాపారి కుటుంబాన్ని నిర్బంధించిన పనిమనిషి..రూ.25 లక్షల విలువైన ఆభరణాలు దోపిడీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:మద్యం వ్యాపారి ఇంట్లో పనిమనిషిగా చేరిన వ్యక్తి తన అనుచరులతో కలిసి దోపిడీకి పాల్పడ్డాడు. వ్యాపారి కుటుంబ సభ్యులను వారు నిర్బంధించారు. రూ.25 లక్షల విలువైన నగలను దోచుకున్నారు. (ఃబీబతినివబబఎజీని ఈజీఎతిశ్రీఎ ఊనీబబిజీణవ) దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ధనికులు నివసించే గోల్ఫ్ లింక్స్ ప్రాంతంలోని మద్యం వ్యాపారి అశోక్ చావ్లా ఇంట్లో సుశీల్ అనే వ్యక్తి కొత్తగా పనిలో చేరాడు. అతడు తన అనుచరులతో కలిసి ఆ ఇంట్లో దోపిడీకి ప్లాన్ చేశాడు.

కాగా, గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో ఆరుగురు వ్యక్తులు ఆ ఇంట్లోకి ప్రవేశించారు. వృద్ధ జంట, వారి కోడలు, పిల్లలను ఒక గదిలో నిర్బంధించారు. వారిని బెదిరించడంతో పాటు ఇంట్లో అన్ని చోట్ల వెతికారు. రూ.25 లక్షల విలువైన బంగారు ఆభరణాలు దోచుకుని పారిపోయారు.

మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ వ్యాపారి ఇంటికి చేరుకున్నారు.

## వేములవాడను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

### మున్సిపల్ చైర్ పర్సన్ పుల్కం రాజు
### ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో అభివృద్ధి పనులు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 18:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణ ముఖచిత్రాన్ని మార్చేయడమే ధ్యేయంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్షేత్రస్థాయిలో వేగంగా అడుగులు వేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను స్ఫూర్తిగా తీసుకున్న ఆయన శనివారం తన సొంత వార్డు అయిన 15వ వార్డులో పారిశుధ్య పనులను స్వయంగా పర్యవేక్షించి యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారు. మురికి కాల్వల పూడికతీత పనులను దగ్గరుండి పరిశీలించడమే కాకుండా పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు మరియు మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తున్నామని వచ్చే వర్షాకాలం దృష్ట్యా దోమల నివారణకు, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. కేవలం పారిశుధ్యానికే పరిమితం కాకుండా వార్డులో కొత్తగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించడం మరియు గౌరవ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పట్టణ ప్రజలకు కోరకు సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి 4.20 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. అందులో భాగంగా 15 వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కొలతలు పూర్తి చేయించడం వంటి పనులతో తనదైన శైలిలో అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న 15వ వార్డును పట్టణంలోనే ఒక ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని అలాగే పట్టణంలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తూ వేములవాడను సర్వాంగ సుందరంగా మారుస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. మున్సిపల్ కార్యాలయానికే పరిమితం కాకుండా ప్రతిరోజు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటున్న చైర్మన్ పర్యటనలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి . మున్సిపల్ అధికారులను సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచడమే కాకుండా అభివృద్ధి విషయం లో రాజీలేని ధోరణితో ముందుకు సాగుతున్న ఆయన పనితీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ అనన్యతో పాటు మున్సిపల్ అధికారులు మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**